# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 213 శుక్రవారం 9 ఫిబ్రవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# హామీలు అమలు చేసి చూపిస్తాం

- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం
- రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి మాకు అప్పగించారు
- రాష్ట్రాన్ని పునర్‌నిర్మించే ప్రయత్నం చేస్తున్నాం
- దశాబ్ధకాంలో నష్టపోయిన సంస్థలను తిరిగి కోలుకునేలా చేస్తాం





## ఆరు గ్యారంటీలకు కట్టుబడి ఉన్నాం

## ఆరు గ్యారంటీలను అందుబాటులోకి తీసుకుచ్చాం

## త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తాం

హైదరాబాద్

తెలంగాణ ప్రజలు వారి ఆకాంక్షలు ప్రతిబింబించేలా నిజమైన స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం గల పరిపాలనను ఎన్నుకున్నారని గవర్నర్ తమిళిసై అన్నారు. గురువారం తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగా.. ఉభయ సభలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. తొలుత కాళోజీ కవితతో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్.. ఈ ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుందని అన్నారు. ఒకప్పుడు ప్రజాభవన్‌కు అనుమతి లేని ప్రజలకు నేరుగా తమ సమస్యలు చెప్పుకునేలా సిద్ధం చేశామన్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కంచెను తొలగించినట్లు గుర్తు చేశారు. ప్రజలకు మేలు చేకూరేలా ఆరు గ్యారెంటీలను అమల్లోకి అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. 'మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం -మిగతా3లో



### బీఏసీ మీటింగ్ వివాదం

- కేసీఆర్‌కు బదులుగా బీఏసీ సమావేశానికి వెళ్ళిన హరీష్
- తనకు బదులుగా హరీష్ బీఏసీకి వస్తారని ముందే సమాచారం ఇచ్చిన కేసీఆర్
- అభ్యంతరం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- కాసేపటి తర్వాత బీఏసీ నుంచి బయటకు వచ్చిన హరీష్ రావు
- హరీష్ రావు బయటకు.. సీఎం రేవంత్ లోపలికి..







### యూపీఏ పాలనపై శ్వేతపత్రం

- లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్రం
- యూపీఏ ప్రభుత్వం భారత ఆర్థిక వ్యవస్థను దిగజార్చింది
- పార్లమెంటులో దేశ ఆర్థిక వ్యవస్థపై శ్వేతపత్రం ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
- పదేళ్ల ఎన్డీయే పాలనలో వచ్చిన మార్పులపై శ్వేతపత్రం

# ఇక సినిమా మొదలైంది



- కాళేశ్వరంపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు..
- కేసీఆర్‌పై సంచలన వ్యాఖ్యలు
- కృష్ణా బేసిన్ ప్రజలు బీఆర్ఎస్‌ను తిరస్కరించారు
- కేసీఆర్, బీఆర్ఎస్ గురించి ప్రజలు మర్చిపోయారు
- గవర్నర్ ప్రసంగానికి రాలేదంటేనే కేసీఆర్ బాధ్యత ఏంటో అర్ధమవుతోంది
- విపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కావాలని కోరుకుంటున్నం
- బీఏసీకి వచ్చేవారి జాబితాలో కేసీఆర్ కడియం శ్రీహరి పేరు ఇచ్చారు

హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్‌పై అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గవర్నర్ ప్రసంగం తర్వాత రేవంత్‌రెడ్డి గురువారం అసెంబ్లీలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. కేసీఆర్ ఎక్స్‌పైరీ మెడిసిన్ అని, ఆయన ఇంకా ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌ను పట్టించుకోవడంలేదని చెప్పారు. గవర్నర్ ప్రసంగానికి, బీఏసీకి కూడా రాలేదంటే కేసీఆర్ చిత్తశుద్ధిని అర్ధం చేసుకోవచ్చన్నారు. కాళేశ్వరంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం అసెంబ్లీ సమావేశాల అనంతరం -మిగతా3లో




# కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైటింగ్

- తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగానే బరిలోకి
- ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి స్పష్టం
- సర్వేలల వస్తున్న ఫలితాలు నిజం కాదు
- కాంగ్రెస్- బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయి
- ఇక మేడిగడ్డలో కాంగ్రెస్ నేతలు సెటిల్మెంట్‌చేసుకుంటున్నారు
- కృష్ణా జలాలపై బీఆర్ఎస్ లేనిపోని రాద్దాంతం చేస్తోంది

హైదరాబాద్

రాబోవు లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగానే బరిలోకి దిగుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో ఈసారి 17 లోక్‌సభ సీట్లకు పోటీ చేస్తున్నామని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈసారి అసుదుద్దీన్ ఓవైసీ ఓడిస్తామనే ధీమా వ్యక్తం చేశారు. ఇక సర్వేలపై మాట్లాడుతూ.. సర్వేలల వస్తున్న ఫలితాలు నిజం కాదన్నారు. కాంగ్రెస్– బీఆర్ఎస్ డూప్ ఫైట్ చేస్తున్నాయన్నారు. ఇక మేడిగడ్డలో కాంగ్రెస్ నేతలు సెటిల్మెంట్‌చేసుకుంటున్నారని, -మిగతా3లో

# కాంగ్రెస్‌కు 10 లోక్ సభ సీట్లు



బీఆర్ఎస్‌కు మూడు సీట్లు: 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వే

17 లోక్ సభ స్థానాలకు గాను 10 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని అంచనా

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చెరో మూడు స్థానాల్లో విజయం సాధించవచ్చునన్న సర్వే

మజ్లిస్ పార్టీకి ఒక స్థానం వస్తుందన్న మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే

హైదరాబాద్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుస్తుందని ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో తేలింది. 'మూడ్ ఆఫ్ ది నేషన్' ఒపీనియన్ పోల్ ప్రకారం తెలంగాణలో తొలిసారిగా అధికారంలోకి వచ్చిన తర్వాత లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మెరుగైన పనితీరు కనబరుస్తుందని వెల్లడైంది. తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలకు గాను 10 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, బీజేపీ మూడు స్థానాల్లో విజయం సాధిస్తుందని ఈ సర్వే అంచనా వేసింది. తెలంగాణలోని పదిహేడు లోక్ సభ స్థానాల్లో 35,801 శాంపిల్స్‌ను సేకరించింది. ఈ పోల్ డిసెంబర్ 15, 2023 నుంచి -మిగతా3లో

# రైతుల భారీ నిరసన.. అడ్డుకున్న పోలీసులు

- వందలాది మంది రైతులు నిరసన తెలుపుతూ.. పార్లమెంట్ వరకు చేపట్టిన ర్యాలీ
- మహామాయ ఫ్లైఓవర్ వద్ద అడ్డుకున్నా పోలీసులు
- ఒక్కసారిగా వందలది మంది రైతులు తమ వాహనాలతో గుమిగూడటంతో ట్రాఫిక్ అంతరాయం



# రైతుల భారీ నిరసన..
# అడ్డుకున్న పోలీసులు

**ఢిల్లీ:** వందలాది మంది రైతులు నిరసన తెలుపుతూ.. పార్లమెంట్ వరకు చేపట్టిన ర్యాలీని నోయిడాలోని మహామాయ ఫ్లైఓవర్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు పెట్టిన బారికేడ్స్‌ను దాటడానికి రైతులు ప్రయత్నించారు. దీంతో అక్కడ ఉద్రిత్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. దానికి సంబంధించన వీడియో వైరల్ మారింది. నోయిడా ట్రాఫిక్ పోలీసులు ఈ రూట్‌లో నిరసన ర్యాలీ చేట్టవద్దని ముందుగా సమాచారం అందించినా రైతులు పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు. దీంతో అక్కడ అధికంగా ట్రాఫిక్ జామ్ చోటుచేసుకుంది. అయితే నోయిడాలోని పలు గ్రామాల రైతుల తాము పార్లమెంట్ బయట తమ డిమాండ్ల కోసం నిరసన తెలుపుతామని ప్రకటించారు. తాము ట్రాక్టర్లు, బస్సులతో రాజాధాని ఢిల్లీకి నిరసనగా ప్రవేశిస్తామని తెలిపారు. వారంతా మహామాయ ఫ్లైఓవర్ వద్దకు చేరుకొని ఢిల్లీవైపు బయలుదేరుదామని నిర్ణయించుకున్నారు. కాగా.. ఒక్కసారిగా వందలది మంది రైతులు తమ వాహనాలతో గుమిగూడటంతో ట్రాఫిక్ అంతరాయంతో పాటు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దీంతో పోలీసులు రైతులను ర్యాలీ ముందుకు వెళ్లకుండా బారికేడ్లు పెట్టి అడ్డుకున్నారు. నివాస అవసరాల కోసం సేకరించిన మొత్తం భూమిలో 10 శాతం, 64.7 శాతం పెంచిన భూ పరిహారం, రెసిడెన్షియల్ ప్లాట్‌లపై వాణిజ్య కార్యకలాపాలకు అనుమతి,




ఇతర ప్రయోజనాల కోసం తమ డిమాండ్లను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పరిష్కరించడం లేదని భారతీయ కిసాన్ ఏక్తా సంఘ్ నాయకుడు సుఖ్‌బీర్ యాదవ్ మండిపడ్డారు. తమ డిమాండ్లను పరిష్కరించాలనే ఉద్దేశంతో రైతులమంతా పార్లమెం?ట్ వద్దకు నిరసన ర్యాలీ చేపట్టామని ఆయన పేర్కొన్నారు.

# యూపీఏ పాలనపై శ్వేతపత్రం

**న్యూఢిల్లీ:** బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థపై పార్లమెంటులో నేడు శ్వేతపత్రం ప్రవేశపెట్టింది. పదేళ్ల ఎన్డీయే పాలనలో వచ్చిన మార్పులను ఈ శ్వేతపత్రంలో పొందుపరిచారు. దీనిపై రేపు చర్చ జరగనుంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ఈ శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టారు. యూపీఏ పదేళ్ల పాలన(2004-2014)ను తూర్పార పడుతూ కేంద్ర ప్రభుత్వం గురువారం సాయంత్రం లోక్‌సభలో శ్వేతపత్రం ప్రవేశపెట్టింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వైట్‌పేపర్‌ను టేబుల్ చేశారు. వైట్‌పేపర్‌లోని మొదటి 24 పేజీల్లో పదేళ్ల యూపీఏ పాలనలో జరిగిన వైఫల్యాలను, అవినీతిని వివరించారు. అప్పట్లో వెలుగు చూసిన 2జీ, కామన్‌వెల్త్, శారదా చిట్‌ఫండ్ తదితర కుంభకోణాలను ప్రస్తావించారు. 1991లో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చింది



తామేనని చెప్పే యూపీఏ నేతలు 2004లో పవర్‌లోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా మరిచిపోయారని వైట్‌పేపర్‌లో కేంద్రం విమర్శించింది. గత యూపీఏ ప్రభుత్వం భారత ఆర్థిక వ్యవస్థను దిగజార్చిందని విమర్శించారు. యూపీఏ హయాంలో నిరర్థక ఆస్తులు భారీగా పెరిగిపోయాయని ఆరోపించారు. బ్యాంకింగ్ రంగం సంక్షోభంలో పడిందని నిర్మలా సీతారామన్ కాంగ్రెస్ పై ధ్వజమెత్తారు.

యూపీఏ ప్రభుత్వం 2004లో సంస్కరణలను వదిలేసిందని అన్నారు. యూపీఏ హయాంలో రుణాలపై అధికంగా ఆధారపడ్డారని, సంక్షేమ పథకాలకు నిధులు సరిగా వినియోగించలేదని తెలిపారు. కేవలం పదేళ్లలో దేశాన్ని 'ఫ్రాజైల్ ఫైవ్' స్థితి నుంచి టాప్ ఫైవ్‌లోకి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపింది. కొవిడ్, పలు దేశాల మధ్య యుద్ధాలు లాంటి పరిస్థితులను కూడా అధిగమించి దేశ ప్రగతిని పరుగులు పెట్టించామని పేర్కొంది.

# ఓట్ల లెక్కింపు ఎప్పుడు? ఫలితాలు ఎన్నడు?

ఆర్థిక సంక్షోభం, ఉగ్రవాద దాడులతో సతమతమవుతున్న పాకిస్తాన్‌లో గురువారం సాధారణ ఎన్నికలకు ఓటింగ్ ప్రక్రియ జరుగుతోంది. 336 సభ్యుల జాతీయ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 169 సీట్లు అవసరం. ఉదయం 8 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల వరకు ఇది కొనసాగనుంది. ఓటింగ్ అనంతరం ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడికానున్నాయి. ఇందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పాకిస్తాన్ సార్వత్రిక ఎన్నికల్లో దాదాపు 150 పార్టీలు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నప్పటికీ, ప్రధాన పోటీ మూడు పార్టీల మధ్యే ఉంది. అవి పాకిస్తాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్), పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ, మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్తాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్. పాకిస్తాన్‌లో ఎన్నికల జరిగిన రోజు అర్ధరాత్రికల్లా ఫలితాలు వెలువడతాయి. ఓటింగ్ పూర్తయిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. పాక్‌లో సార్వత్రిక ఎన్నికల కోసం 26 కోట్ల బ్యాలెట్ పేపర్లు ముద్రించారు. వాటి మొత్తం బరువు 2100 టన్నులు. పాకిస్థాన్ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. పోలింగ్ అధికారులు బ్యాలెట్ పేపర్ల లెక్కింపును ప్రారంభిస్తారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక పోలింగ్ అధికారి రిటర్నింగ్ అధికారికి ఆ సమాచారం అందిస్తారు. అనంతరం ఫలితాలను విడుదల చేస్తారు.



# కూలిన మెట్రో స్టేషన్ వాల్...
# పలువురికి గాయాలు!

ఢిల్లీలోని గోకల్‌పురి మెట్రో స్టేషన్‌లో ?గురువారం ప్రమాదం చోటుచేసుకుంది. మెట్రో స్టేషన్‌లోని సైడ్ వాల్‌లోని కొంత భాగం అకస్మాత్తుగా కూలిపోవడంతో, అక్కడున్నవారంతా భయాందోళనలకు గురయ్యారు. ఈ ఘటనలో కొందరు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు శిథిలాల కింద చిక్కుకున్నవారికి బయటకు తీసుకువచ్చి, సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం గురించి ఢిల్లీ పోలీసులు మాట్లాడుతూ గురువారం 11 గంటల సమయంలో గోకల్‌పురి మెట్రో స్టేషన్ సరిహద్దు గోడ (తూర్పు వైపు) కూలిపోయి, దిగువ రహదారిపై పడిపోయింది. ఈ ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో ఒకరు తీవ్రంగా గాయపడగా, మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. క్షతగాత్రులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం జేసీబీ, క్రేన్ సహాయంతో శిథిలాలను తొలగిస్తున్నారు. ఘటనా స్థలంలో స్థానిక పోలీసులు, మెట్రో ఉద్యోగులు సహాయక చర్యలు చేపడుతున్నారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.





## కూటమి కడుతున్న కమలం

**చెన్నై :** తమిళనాడు రాజకీయాలు అనగానే ముందుగా గుర్తుకొచ్చేది ద్రవిడ వాదం. అక్కడ రాజకీయ పార్టీల పేర్లలో ద్రవిడ అనే పదం లేకుండా చూడలేం. అలా లేని పార్టీ సక్సెస్ అయిన చరిత్ర లేదు. అలాంటి చోట పాగా వేసేందుకు భారతీయ జనతా పార్టీ పెద్ద స్కెచ్చే వేసింది. ఇప్పటిదాకా తమిళనాట నాలుగు దశాబ్దాలుగా ఎడిఎంకే, డీఎంకే మధ్యనే ప్రధాన పోరు నడిచింది. మూడో కూటమి ప్రయత్నాలు పలు పార్టీలు చేసినా ఫలితం సూన్యం. కానీ ఇప్పుడు బిజెపి మూడో కూటమి ప్లాన్ చూస్తే మాములుగా లేదు. ప్రస్తుతం తమిళనాడులో అధికార పార్టీ డీఎంకే కూటమికి ధీటుగా కూటమిని ఏర్పాటు చేస్తోంది. బీజేపీ కూటమిలోని పార్టీల లిస్ట్ చూస్తే.. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న అన్నాడీఎంకే మూడో స్థానానికి వెళ్లిపోయిందా అన్నట్లుంది. తమిళనాట లోక్ సభ ఎన్నికలకు పార్టీలు సిద్ధమవుతున్నాయి. అక్కడ పోరు ఇప్పటిదాకా రెండు పార్టీల మధ్యే ప్రధానంగా ఉండేది ఇప్పటిదాకా. బీజేపీ ఉనికి అనేది కూడా అక్కడ అంతంత మాత్రమే. 2021 అసెంబ్లీలో ఎడిఎంకే కూటమిలో పోటీచేసిన బీజేపీ నాలుగు స్థానాల్లో గెలుపొందింది. ఇప్పుడు జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో మాత్రం టికెట్లు తీసుకోవడం కాదు. మేమే ఇస్తామంటూ తమిళ పార్టీలను తమ కూటమిలోకి లాక్కుంటోంది. అధికార డీఎంకే గత ఎన్నికల్లో 39 స్థానాలకు 38 ఎంపీలను గెలుచుకుంది. ఎడిఎంకే ఒకే ఒక్క స్థానం అదికూడా మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం కుమారుడు గెలుపొందారు. ఈసారి కూడా మొత్తం స్థానాలను స్వీప్ చేయాలన్న కసితో ఉంది అధికార డీఎంకే. గత అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏడిఎంకే కూటమిలో బీజేపీ, పీఎంకే, విజయ్ కాంత్?కు చెందిన డీఎండీకే, టి.ఎం.సి పోటీ చేయగా.. ఈ సారి బీజేపీ బయటకు రావడంతో పాటు ఎడిఎంకేతో ఉన్న పార్టీలన్నింటిని తమ కూటమిలోకి తీసుకుంది. సరిగ్గా చెప్పాలంటే ఎడిఎంకే కూటమిలో అన్ని పార్టీలు కలిసి అదే పార్టీని ఒంటరి చేశాయని చెప్పాలి. పీఎంకే తమిళనాట అగ్రకులమైన వన్నియార్ సమాజికవర్గంలో బలమైన ఓటుబ్యాంకు కలిగిన పార్టీ. పీఎంకే 12 స్థానాలు అడుగుతుండగా 7 స్థానాలు ఇచ్చేందుకు బీజేపీ సిద్ధంగా ఉంది. డీఎండీకే 14 స్థానాలు కోరుతూండగా 4 స్థానాలు ఒక రాజ్యసభ సీటు ఇచ్చేవిధంగా చర్చలు జరుగుతున్నాయి. ఇక ఎడిఎంకే బహిష్కృత నేత మాజీ ముఖ్యమంత్రి పన్నీరు సెల్వంను కూడా కలుపునునే వ్యూహంతో ఉంది కమలం పార్టీ.

## తమిళనాడులో ఇండియా కూటమి క్లీన్ స్వీప్

**న్యూఢిల్లీ :** 2024 సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడు తోంది. ఈ నెల చివర్లో లేదా మార్చి మొ దటి వారంలో లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. దీంతో ఆయా సర్వే సంస్థలు.. ఏ రాష్ట్రంలో ఏ పార్టీ ఎన్ని సీట్లు గెలుస్తుందనే అనే అంశాలపై దృష్టి సారించాయి.



అయితే ఇండియా టుడే నిర్వహించిన సర్వే వివరాలు బయటకు వచ్చాయి. ఈ సర్వే ప్రకారం తమిళనాడులో ఇండియా కూటమి క్లీన్ స్వీప్ చేస్తున్నట్లు వెల్లడైంది. 39 లోక్‌సభ స్థానాలకు గానూ అన్నింటా ఇండియా కూటమి అభ్యర్థులే గెలవబోతున్నట్లు తెలిపింది. తమిళనాడులో ఎన్డీఏతో పాటు ఇతర పార్టీలు గెలిచే పరిస్థితి లేదని పేర్కొంది. ఇండియా కూటమికి 47 శాతం ఓట్లు వస్తాయని, ఎన్డీఏ కూటమికి 15 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ఈ సర్వేను 2023, డిసెంబర్ 15 నుంచి 2024, జనవరి 28వ తేదీ వరకు నిర్వహించినట్లు ఇండియా టుడే పేర్కొంది. అయితే ఎన్నికల సమయం వచ్చేనాటికి ఓటింగ్ శాతం, అభ్యర్థుల గెలుపు విషయంలో కొంత తేడా రావొచ్చని తెలిపింది.

## 'ఇండియా'కు మరో షాక్..

**న్యూఢిల్లీ:** ఇండియా కూట మి అసలు ఉంటుందా ఉం డదా అని అనుమానాలు తలెత్తుతున్న వేళ కూటమి ఉనికిని ప్రశ్నించే మరో పరిణామం చోటు చేసు కుంది. ఇండియా కూటమి లో ఉన్న ప్రధాన పార్టీ అయిన ఆమ్‌ఆద్మీపార్టీ(ఆప్) ఏకపక్షంగా వ్యవహరించింది. కూటమిలో ఉన్న మిగిలిన పార్టీలతో సంప్రదించకుండా



అస్సాంలోని మూడు ఎంపీ సీట్లకు పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. ఆప్ ఎంపీ సందీప్ పాఠక్ గురువారం ఢిల్లీలో ముగ్గురు అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. అనంతరం మాట్లాడుతూ ఇండియా కూటమి తమ అభ్యర్థులకు మద్దతిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. 'ఇండియా కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు విషయమై ఎప్పటినుంచో చర్చలు జరుగుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలకు పెద్దగా సమయం లేదు. అభ్యర్థులను ఫైనల్ చేసి ప్రచారానికి వెళ్లాల్సి ఉంది. కూటమి నిర్ణయాలు త్వరగా తీసుకోవాలి. మేం ఇండియా కూటమితోనే ఉన్నాం' అని పాఠక్ అన్నారు. ఇప్పటికే కూటమిలోని మరో ప్రధాన పార్టీ అయిన సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) 16 మంది అభ్యర్థులతో యూపీలో తన తొలిజాబితాను ప్రకటించింది. ఓ పక్క కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతుండగానే ఎస్పీ 16 ఎంపీ సీట్లకు అభ్యర్థులను ప్రకటించడం వివాదాస్పదమైంది. తాజగా కూటమిలోని ఆప్ పార్టీ కూడా ఇదే పని చేయడంతో కూటమి ఉందా లేదా అన్న ప్రశ్న ఉత్పన్నమయ్యే పరిస్థితి నెలకొంది. ఇండియా కూటమిలో కీలకంగా వ్యవహరించి ఒక దశలో కన్వీనర్ పదవి తీసుకుంటారని ప్రచారం జరిగిన బీహార్ సీఎం, జేడీయూ చీఫ్ నితీశ్‌కుమార్ ఇప్పటికే కూటమి నుంచి వైదొలిగి బీజేపీతో జతకట్టి బీహార్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలన్నీ ఇండియా కూటమిని లీడ్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీని కలవరానికి గురిచేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## మమతా వర్సెస్ మోదీ
## బెంగాల్‌లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు!

**ఢిల్లీ:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు ప్రాంతీయ పార్టీలు అధిక సీట్ల గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ గతంతో పోల్చితే ఈసారి కొంత మెరుగైన ప్రదర్శన ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. తాజాగా విడుదలైన



'ఇండియా టుడే మూడ్ ఆఫ్ నేషన్' ఎన్నికల ఫలితాల అంచనాలు ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 19 సీట్లు గెలుస్తుందని వెల్లడించింది. 2019లో ఊహించని విధంగా పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 18 సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈసారి దాని కంటే ఒక సీటు అదనంగా గెలుస్తుందని ఈ సర్వే ఫలితాలు స్పష్టం చేశాయి. ఇక.. బెంగాల్‌లో అధికారంలో టీఎంసీ ఈసారి కూడా 22 స్థానాలకే పరిమితమవుందని వెల్లడించింది. గత పార్లమెంట్‌లో టీఎంసీ 22 ఎంపీ సీట్లలో విజయం సాధించింది. అయితే 2024 పార్లమెంగ్ ఎ?న్నికల్లో సైతం 22 స్థానాలు గెలుస్తుందని పేర్కొంది. ఇక.. కాంగ్రెస్ ఈసారిగా కేవలం ఒకే ఒక స్థానంలో గెలిచి.. మూడు స్థానంలో నిలవనున్నట్లు తెలిపింది. అదే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెండు స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే. ఓటు షేరు విషయంలో కూడా ఎన్డీయే కూటమి గతం పార్లమెంట్ ఎన్నికల్లో సాధించిన 40 శాతం.. ఈసారి కూడా సాధిస్తుందని సర్వే స్పష్టం చేసింది. అయితే ఓటు షేరు విషయంతో ఇండియా కూటమి బెంగాల్‌లో 2019 పార్లమెంట్ ఎన్నికల సాధించిన 57 శాతానికి 4 శాతం తగ్గి.. 53 శాతానికి పరిమితమవుతుందని తెలిపింది. ఈ సర్వే ఫలితాలు గమనిస్తే.. ప్రతిపక్షాల ఇండియా కూటమిపై బెంగాల్ ప్రజలు నమ్మకం కలిగి ఉండరని తెలుసుస్తోంది. ప్రతిపక్ష ఇండియా కూటమిలో కీలక వ్యవహరించే టీఎంసీ అధినేత్రి.. బెంగాల్‌లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. 42 పార్లమెంట్ స్థానాలు ఉన్న బెంగాల్ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయటానికి కీలకంగా మారనున్న విషయం తెలిసిందే.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ డూప్ ఫైటింగ్ చేస్తున్నాయి

-మొదటి పేజి తరువాయి

కాళేశ్వరం అవతకకలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. కృష్ణా జలాలపై బీఆర్ఎస్ లేనిపోని రాద్ధాంతం చేస్తోందని, కాళేశ్వరం అవకతవకలపై దృష్టి మళ్లించేందుకు ఈ నాటకమని కిషన్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో భవిష్యత్తు లేదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సమగ్ర కార్యాచరణ కోసం పార్టీ పెద్దలను కలిసినట్టు ఆయన చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో తెలంగాణ బీజేపీ ఎన్నికల కమిటీ సమావేశం జరగనుందని చెప్పారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు బీజేపీకి అనుకూలంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నాయని, బీజేపీని గెలవనివ్వకూడదనే ఉద్దేశంతో రెండు పార్టీలు కుమ్మక్కు అవుతున్నాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. రెండు పార్టీలు డూప్ ఫైటింగ్ చేస్తున్నాయని విమర్శించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణలో కాంగ్రెస్‌కు ఓటేసిన బీఆర్ఎస్‌కు ఓటేసిన ఒక్కటే. కాంగ్రెస్‌కు బీజేపీనే ప్రధాన ప్రతిపక్ష పార్టీ. బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీలో ఉండదు. బీఆర్ఎస్ అరకొర సీటు గెలిచిన,



ఓడినా తెలంగాణకు ఒరిగేది ఏం లేదు. బీఆర్ఎస్ కుటుంబం కోసం పని చేసే పార్టీ. కుటుంబ అవశ్యకత పూర్తి అయిపోయింది. హైదరాబాద్‌లోని అసదుద్దీన్ ఓవైసీ సీటుతో పాటు తెలంగాణలో అన్ని సీట్లు గెలుస్తాం. హైదరాబాద్ ఎంపీ సీటులో అసదుద్దీన్‌ను ఓడిస్తాం. అందుకు గట్టి ప్రణాళికలు రచిస్తున్నాము.

తెలంగాణ లోక్‌సభ ఎన్నికలపై వస్తున్న సర్వేల్లో వాస్తవం లేదు. తెలంగాణలో మెజార్టీ సీట్లు గెలిచేలా కార్యాచరణ చేస్తున్నాము. ఓల్డ్ సిటీలో బీజేపీకి ఓట్ల శాతం పెరిగింది. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు డూప్ ఫైటింగ్ చేస్తున్నాయి. వంద రోజుల్లో హామీలు అమలు, అవినీతి పరులపై చర్యలు అన్నారు. కానీ ఇంకా మీన మేశాలు లెక్క పెడుతున్నారు. ఇంకా సెటిల్‌మెంట్లు జరుగుతున్నాయి. కాళేశ్వరంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. తెలంగాణ సెంటిమెంట్‌తో ఆడుకోవద్దు. జల వివాదాలపై ప్రజలను కాంగ్రెస్, బీఆర్ఎస్ మభ్య పెడుతున్నాయి. నాగార్జునసాగర్ విషయంలో రెండు ప్రభుత్వాలు కలిసి నిర్ణయం తీసుకోవాలి. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలి. కేసీఆర్‌తో ఏపీ సీఎం జగన్ సమావేశం అయ్యారు. ఏం చేశారు మరి. బీజేపీ తెలంగాణకు న్యాయం జరగాలని కోరుకుంటుంది. మోదీ మళ్లీ ప్రధానమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు. కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే వసూళ్లు మొదలు పెట్టింది. కేంద్ర కాంగ్రెస్‌కు సూటు కేసులు మోస్తున్నారు. కర్ణాటకలో దోపిడీ చేసి తెలంగాణలో ఖర్చు పెట్టారు. ఇప్పుడు తెలంగాణలోనూ దోచుకుంటున్నారు. తెలంగాణ నుంచి బీజేపీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుంది. బీఆర్ఎస్‌లో ఉన్న నేతలు బీజేపీలో చేరాలి. అందుకు నేను పిలుపు ఇస్తున్నా." అని అన్నారు.

# హామీలు అమలు చేసి చూపిస్తాం

-మొదటి పేజి తరువాయి

కల్పించాం. రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం. అప్పుల కుప్పగా మార్చి తమకు అప్పగించిన రాష్ట్రాన్ని పునఃనిర్మించే ప్రయత్నం చేస్తున్నాం. త్వరలోనే మరో 2 గ్యారెంటీలను అమలు చేస్తాం. అర్హులకు రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అమలు చేస్తాం. దశాబ్ద కాలంలో నష్టపోయిన సంస్థలను తిరిగి కోలుకునేలా చేస్తాం. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతాం.' అని గవర్నర్ వివరించారు.రాష్ట్రంలో త్వరలోనే కుల గణన చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని గవర్నర్ తమిళిసై తెలిపారు. వివిధ కులాలు ముఖ్యంగా వెనుకబడిన తరగతుల సామాజిక విద్యాపరమైన ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ అవకాశాలను అంచనా వేయడానికి అవసరమైన సమాచారాన్ని ఈ ప్రక్రియ ద్వారా సేకరిస్తామన్నారు. ఇంటింటి సర్వే చేపట్టి అందరి వివరాలు సేకరిస్తామని చెప్పారు. 'సమాజంలో వివక్ష, అణచివేతకు గురైన అన్ని వర్గాలకు న్యాయం చేకూరుస్తాం... సంక్షేమ, అభివృద్ధి కార్యకలాపాలలో భాగంగా రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ , పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, అమర వీరుల కుటుంబాలు, ఇతర అవసరాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుంది.' అని పేర్కొన్నారు. బడ్జెట్ లో ప్రవేశపెట్టే ప్రతీ రూపాయి ప్రజా సంక్షేమం కోసమే ఖర్చు చేస్తామని గవర్నర్ తమిళిసై అన్నారు. 'బడ్జెట్ కేవలం ఒక ఆర్థిక పత్రం మాత్రమే కాదు.. మనం కోరుకున్న ఉమ్మడి భవిష్యత్‌కి ఒక నమూనా. ఇది మన ప్రజల ఆకాంక్షలను అవసరాలను తీర్చడానికి ప్రభుత్వ నిబద్ధతకు ప్రతీక, బడ్జెట్‌లో నిధులను సమర్థవంతంగా కేటాయించి ఖర్చు చేసే ప్రతి రూపాయి



తెలంగాణ సంక్షేమం పురోగతి దోహదపడేలా చేయడాన్ని నా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మనం ఆశిస్తున్న తెలంగాణలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతూ.. ప్రాథమిక హక్కులు పరిరక్షిస్తూ అంబేద్కర్ స్ఫూర్తి మన కార్యచరణకు మార్గదర్శకంగా ఉంటుంది. బడ్జెట్ ప్రక్రియ అనేది కేవలం వార్షిక మొక్కుబడి కాదని గుర్తించుకోవాలి. ఇది మనం ఆశించిన అభివృద్ధికి చోదకంగా ఉంటూ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఎంతో ప్రేమతో ఎన్నుకున్న ప్రజానీకపు ఆకాంక్షలను ప్రతిఫలింప జేస్తుంది.' అని తెలిపారు.నైపుణ్య విశ్వవిద్యాలయాల ఏర్పాటులో పెట్టుబడి పెట్టి, క్రీడా మౌలిక సదుపాయాలను పెంచడం ద్వారా పోటీ ప్రపంచంలో యువత రాణించడానికి అవసరమైన వృత్తిపరమైన నైపుణ్యాలతో వారిని సన్నద్ధం చేస్తామని గవర్నర్ తెలిపారు. తద్వారా క్రీడలు మన సంస్కృతిలో భాగమయ్యేట్టు చేస్తామన్నారు. 'క్రీడారంగ సమగ్ర అభివృద్ధికి తీసుకుంటున్న ప్రభుత్వ చర్యలు నిబద్ధతకు తార్కాణం. ఈ చర్యలు ద్వారా తెలంగాణలోని యువత ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించడంతోపాటు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతారు. ఆధునిక క్రీడా సదుపాయాలను కల్పించి, స్థానిక ప్రతిభను ప్రోత్సహిస్తూ జాతీయ అంతర్జాతీయ వేదికలపై రాణిచండానికి ఔత్సాహిక అథ్లెట్లకు ఓ వేదికను ఏర్పాటు చేసే ప్రణాళికలను రూపొందిస్తాం. ఈ చర్యల ద్వారా ఔత్సాహిక క్రీడాకారులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించి, తెలంగాణని క్రీడా రంగంలో అగ్రగామిగా ఎదిగేలా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.' అని వివరించారు.ఇప్పటివరకూ నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని ప్రజలకు అన్ని విధాలా ఉపయోగపడేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని గవర్నర్ తమిళిసై అన్నారు. 'ప్రభుత్వం పెద్ద ఎత్తున మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను చేపట్టనుంది. మూసీ మరొకసారి హైదరాబాద్ జీవనాడిగా మారనుంది. దాని చుట్టూ ఉన్న మొత్తం పట్టణ ల్యాండ్ స్కేప్ పునరుజ్జీవింప చేయడమే లక్ష్యం. నగర తూర్పు, పశ్చిమ భాగాలను అనుసంధానించే రవాణా నెట్‌వర్క్‌ను స్వచ్ఛమైన నీటిని, రివర్ ఫ్రంట్ సుందరీకరణ వంటి అంశాలు ఈ ప్రాజెక్టులో అంతర్భాగం. పీపుల్స్ ప్లాజా పాదచారుల జోన్‌లు హాకర్ ప్రాంతాలు, నగరమంతటా పచ్చని ప్రదేశాలు మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ద్వారా ఏర్పాటు కానున్నాయి. నగరంలోని పురాతన , వారసత్వ ప్రాంతాల పునరుజ్జీవనం వల్ల ప్రజలకు మరింతగా చేరువవుతాయి. ఈ విషయంపై తగు చర్యలు చేపట్టడానికి ఉత్తమ పద్ధతులను అవలంభించడానికి ఖ్యాతి గాంచిన జాతీయ అంతర్జాతీయ నమూనాలను అధ్యయనం చేస్తున్నాం. ఇంతకు ముందు చేయని విధంగా పెద్ద ఎత్తున సకాలంలో పర్యావరణ ఆర్థిక మార్పునకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెట్ ప్రాజెక్టు ఉపయోగపడుతుంది.' అని పేర్కొన్నారు.

# ఇక సినిమా మొదలైంది

-మొదటి పేజి తరువాయి

చిట్‌చాట్‌లో రేవంత్ మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరంపై విచారణకు సిట్టింగ్ జడ్జిని ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసిందని చెప్పారు. రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించుకోవాలని హైకోర్టు సూచించిందని గుర్తు చేశారు. హైకోర్టు అంశాలను కేబినెట్‌లో లేదా అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. కృష్ణా .జలాల విషయంలో కేసీఆర్ చిత్తశుద్ధిని ప్రజలు చూశారని చెప్పారు. కృష్ణా బేసిన్ ప్రజలు బీఆర్ఎస్‌ను తిరస్కరించారన్నారు. కేసీఆర్, బీఆర్ఎస్ గురించి ప్రజలు మర్చిపోయారని తెలిపారు. గవర్నర్ ప్రసంగానికి రాలేదంటేనే కేసీఆర్ బాధ్యత ఏంటో అర్థమవుతోందన్నారు. కేసీఆర్ కాలం చెలిన ఔషధమని పేర్కొన్నారు. విపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కావాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని కోరుకుంటున్నానన్నారు. ప్రతిపక్షనేతగా ఆయన తన బాధ్యత నిర్వర్తించాలన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత గది మార్పు నిర్ణయం స్పీకర్‌కు సంబంధించినదని చెప్పారు. బీఏసీ సమావేశానికి రాకుండా హరీశ్‌రావును తాము ఎందుకు అడ్డుకుంటామన్నారు. బీఏసీకి వచ్చేవారి జాబితాలో కేసీఆర్ కడియం శ్రీహరి పేరు ఇచ్చారన్నారు. హరీశ్‌రావుకు బీఏసీకి అనుమతివ్వాలో లేదో స్పీకర్ నిర్ణయిస్తారు. రేపు బీఏసీకి కేసీఆర్ మనవడు హిమాన్షు కూడా వస్తానంటే ఎలా అని రేవంత్ ప్రశ్నించారు. ఈ అసెంబ్లీ సెషన్‌లో రాష్ట్రంలో



కులగణణపై తీర్మానం ఉంటుందని చెప్పారు. టీఎస్పీఎస్సీపై పూర్తి పప్రొసీజర్ ప్రకారం ముందుకు వెళుతున్నామన్నారు. మరిన్ని అంశాలు చర్చించాల్సిన అవసరం ఉంది అనుకుంటే స్పీకర్ సభను పొడిగించవచ్చన్నారు. కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్(కేఆర్ఎంబీ)కి ప్రాజెక్టులను అప్పగించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. కృష్ణా బేసిన్‌లో? బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారని చెప్పారు. సీఎంగా తాను ఎవరినైనా కలుస్తానని, అవసరమైతే కేసీఆర్‌ను కూడా కలుస్తానని రేవంత్ అన్నారు. మిషన్ భగీరథపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు.ఉద్యోగ నియామకాల విషయంలో తాము ఎంతో స్పష్టతంగా ఉన్నామని రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు రాజ్యసభ ఎన్నికల్లో ఎవరు పోటీచేస్తారనేది.. అధిష్ఠానం నిర్ణయిస్తుందని చెప్పారు. కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేస్తామని తెలిపారు. అసెంబ్లీలో బీఆర్ఎస్‌కు చాంబర్ ఇవ్వాలని కోరారు. వారికి చాంబర్ ఎక్కడ ఇవ్వాలి, ఎక్కడ ఇవ్వవద్దు అనేది తమ పరిధిలోని అంశం కాదని.. ఇది స్పీకర్ పరిధిలోని అంశంగా ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీలోని గోకల్‌పురి మెట్రో స్టేషన్‌లో గురువారం ప్రమాదం చోటుచేసుకుంది. మెట్రో స్టేషన్‌లోని సైడ్ వాల్‌లోని కొంత భాగం అకస్మాత్తుగా కూలిపోవడంతో, అక్కడున్నవారంతా భయాందోళనలకు గురయ్యారు. ఈ ఘటనలో కొందరు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు శిథిలాల కింద చిక్కుకున్నవారికి బయటకు తీసుకువచ్చి, సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం గురించి ఢిల్లీ పోలీసులు మాట్లాడుతూ గురువారం 11 గంటల సమయంలో గోకల్‌పురి మెట్రో స్టేషన్ సరిహద్దు గోడ (తూర్పు వైపు) కూలిపోయి, దిగువ రహదారిపై పడిపోయింది. ఈ ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో ఒకరు తీవ్రంగా గాయపడగా, మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. క్షతగాత్రులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం జేసీబీ, క్రేన్ సహాయంతో శిథిలాలను తొలగిస్తున్నారు. ఘటనా స్థలంలో స్థానిక పోలీసులు, మెట్రో ఉద్యోగులు సహాయక చర్యలు చేపడుతున్నారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

# కవిత వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించడమే: కొండ సురేఖ

**హైదరాబాద్:** టీఎస్‌పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డిని తప్పించాలని కవిత మాట్లాడడం విడ్డూరంగా ఉందని మంత్రి కొండ సురేఖ అన్నారు. ఆంధ్ర వ్యక్తిని నియమించారని మాట్లాడటం చూస్తుంటే.. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. పదేండ్లు పాలన చేసిన వాళ్లు రెండు నెలల పాలనపై విమర్శలు చేయడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. పొరుగు రాష్ట్రాల కాంట్రాక్టులను పెంచి పోషించినది కేసీఆరేనని అన్నారు. మహేందర్ రెడ్డి అవినీతి అధికారి అయితే బీఆర్ఎస్ పాలనలో డీజీపీగా ఎందుకు పెట్టారు? అని నిలదీశారు. సింగరేణిలో ఉద్యోగాలు ఇస్తే తప్పుపడుతున్నారు కానీ బీఆర్ఎస్ దళారులు సింగరేణిలో ఉద్యోగాలు పొందారని ఆరోపించారు. నిరుద్యోగులకు ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తమదని అన్నారు. మహేందర్ రెడ్డి మీలాగా లిక్కర్ స్కామ్, పేపర్ లీక్ చేశారా? లేక ఒకే రూమ్ లో కావాల్సిన వాళ్లకు పరీక్షా రాయించారా? అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదు.. తాము ఇస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సింగరేణి నిధులు, ఉద్యోగాలు ఎవరు తన్నుకుపోయారో అందరికి తెలుసని కొండ సురేఖ అన్నారు. సింగరేణిలో డిప్యూటేషన్, బదిలీలకు లెటర్లు ఇచ్చి ఎంత దండుకున్నావ్.. లెక్కలు తీయాలా? అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల కోసమే ఈ డ్రామాలు చేస్తున్నారని



విమర్శించారు. బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవదని జోస్యం చెప్పారు.


## తెలంగాణలో కాంగ్రెస్‌కు 10 లోక్ సభ సీట్లు

-మొదటి పేజి తరువాయి

జనవరి 28, 2024 మధ్య నిర్వహించారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ మూడు సీట్లు, మజ్లిస్ పార్టీ ఒక సీటు గెలుచుకుంటుందని ఈ సర్వేలో వెల్లడైంది. కాంగ్రెస్ పార్టీకి ఈసారి 41.2 శాతం ఓట్లు వస్తాయని వెల్లడింది. 2019లో కేవలం 29.8 శాతం ఓట్లే వచ్చాయి. ఆ తర్వాత బీఆర్ఎస్‌కు 29.1 శాతం, బీజేపీకి 21.1 శాతం ఓట్లు వస్తాయని తేలింది. 2019 లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తొమ్మిది సీట్లు, బీజేపీ నాలుగు, కాంగ్రెస్ మూడు, మజ్లిస్ ఒక సీటును గెలుచుకున్నాయి.

## కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ మాజీ డిప్యూటీ మేయర్

హైదరాబాద్: బోరబండ ప్రస్తుత కార్పొరేటర్, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. రాజీనామాకు సంబంధించి బాబా పార్టీ చీఫ్ కేసీఆర్‌కు లేఖ రాశారు. 'బీఆర్ఎస్ పార్టీ కోసం 22 ఏళ్లు సైనికుడిగా పనిచేశా. పార్టీలో ఉద్యమకారుడికి రక్షణ కరువైంది' అని లేఖలో బాబా పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షి సమక్షంలో బాబా కాంగ్రెస్‌లో చేరారు. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్



ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో ఉన్న విభేదాల కారణంగానే బాబా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు సమాచారం.

## బీఏసీ మీటింగ్ వివాదం..

హైదరాబాద్: ఈ నెల 9, 10, 12, 13 తేదీల్లో 4 రోజుల పాటు సమావేశం కానున్న అసెంబ్లీ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెటు ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం రేపు గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానం ఈ నెల 10వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వంల 11వ తేదీన



అసెంబ్లీకి సెలవు 12, 13వ తేదీన బడ్జెట్పై చర్చ అసెంబ్లీలో ఇరిగేషన్ శ్వేత పత్రం, మేడిగడ్డ విజిలెన్స్ విడుదలపై కొనసాగుతున్న సస్పెన్స్ శ్వేత పత్రం విడుదల ఉండదంటున్న అసెంబ్లీ వర్గాలు ఇప్పటికే ప్రకటన చేశాము కాబట్టి ఖచ్చితంగా ఉంటుందన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ బడ్జెట్ సమావేశాల తొలిరోజు గురువారం మాజీ మంత్రి హరీశ్‌రావుకు అసెంబ్లీలో వింత అనుభవం ఎదురైంది. బీఏసీ సమావేశానికి హాజరయ్యే విషయంలో ఏర్పడిన గందరగోళంపై హరీశ్‌రావు మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. 'గతంలో లేని సంప్రదాయాలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తోంది. జాబితాలో పేర్లు ఉన్న వారు మాత్రమే బీఏసీ సమావేశానికి రావాలని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అంటున్నారు. కడియం శ్రీహరితో పాటు హరీశ్‌రావు బీఏసీకి వస్తారని నిన్ననే స్పీకర్‌కు బీఆర్ఎస్ఎల్పీ లీడర్ కేసిఆర్ తెలియజేశారు. స్పీకర్ రమ్మన్నారు కాబట్టే వెళ్ళాను. ఒక్క ఎమ్మెల్యే ఉన్న సీపీఐని బీఏసీ సమావేశానికి పిలిచారు' అని హరీశ్‌రావు మీడియాకు తెలిపారు. అంతకుముందు బీఏసీ సమావేశానికి వెళ్లిన హరీశ్‌రావు సమావేశం మధ్యలో నుంచే బయటికి వచ్చేశారు. జాబితాలో పేరున్న కేసీఆర్‌కు బదులుగా పేరున్న హరీశ్‌రావు బీఏసీకి వెళ్లారు. హరీశ్‌రావు బీఏసీ సమావేశానికి రావడంపై శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అభ్యంతరం తెలపడంతో హరీశ్‌రావు మధ్యలోనే బయటికి వచ్చినట్లు తెలిసింది.

దీనిపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. తాము ఎవరినీ వ్యక్తిగతంగా బీఏసీ నుంచి బయటికి వెళ్లమని కోరలేదన్నారు. స్పీకర్ నిర్ణయం మేరకే బీఏసీ నడిచిందని, పార్టీల నుంచి ముందుగా ప్రతిపాదించిన సభ్యులే బీఏసీకి రావాలని స్పీకర్ కోరారని చెప్పారు. జాబితాలో పేరున్న కేసీఆర్‌కు బదులుగా హరీశ్‌రావు వస్తారని బీఆర్ఎస్ తెలిపిందన్నారు.

గవర్నర్ ప్రసంగంలో గ్యారెంటీల జాడ లేదు

అసెంబ్లీలో గవర్నర్ తమిళిసై చేసిన ప్రసంగంపై అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీశ్‌రావు స్పందించారు. ఒక విజన్‌లా ఉండాల్సిన గవర్నర్ ప్రసంగం అందరినీ నిరాశపరిచిందన్నారు. వచ్చే ఏడాది ప్రభుత్వం ఏం చేస్తుందో గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా లేదని విమర్శించారు.

'కొత్త ఆసరా పెన్షన్‌లు, మహిళలకు నెలకు రూ. 2500 ఎప్పుడిస్తారో తెలియని ప్రసంగం నిరాశపరిచింది. రైతులకు బోనస్, రైతు బంధు ఎప్పుడు ఇస్తారో చెప్పలేదు. నిరుద్యోగ భృతి ప్రస్తావన లేనేలేదు. ప్రజావాణి కార్యక్రమం తుస్సుమంది.

మంత్రులు, ఐఏఎస్‌లు తీసుకోవాల్సిన అప్లికేషన్లు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తీసుకుంటున్నారు. గవర్నర్ ప్రసంగంలో చెప్పినట్టు 2 గ్యారెంటీలు అమలవ్వడం లేదు. త్వరలో ఎన్నికల కోడ్ అమలవనుంది. అప్పుడు ఈ కొత్త హామీలు ఎలా అమలు చేస్తారు' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## ఎన్నికల హామీల అమలుపై స్పష్టత లేదు

**ప్రజలకు నిరాశ మిగిల్చిన గవర్నర్ ప్రసంగం**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు**

**కాంగ్రెస్ కొత్త రాజ్యాంగామా ఇది: హరీష్ రావు ఫైర్**

**హైదరాబాద్ :** హామీల అమలుకోసం ఎదురు చూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం నిరాశ మిగిల్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఎన్నికల హామీల అమలుపై స్పష్టత లేదని విమర్శించారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుపై విశ్వాసం కల్పించలేకపోయిందన్నారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 ఎప్పటి నుంచి ఇస్తారో గవర్నర్ ప్రసంగంలో చెప్పలేదన్నారు. రైతులకు బోనస్ ఇచ్చే విషయమై ఒక్క మాటా లేదన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిపై ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు. నిరుద్యోగులకు రూ.4 వేలు ఇచ్చే విషయాన్నీ ప్రస్తావించలేదన్నారు. గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ గురించి మాత్రమే చెప్పారు. మేనిఫెస్టో అంశాల గురించి ఎక్కడా చెప్పలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ, గవర్నర్ ప్రతిష్ట దిగజార్చిందన్నారు.ప్రజావాణి తుస్సుమన్నదని విమర్శించారు. ప్రజావాణిలో రోజూ సీఎం స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామన్నారు. మొదటి రోజు తరువాత సీఎం మొహం చాటేశారని విమర్శించారు. ప్రజావాణికి రోజుకొక మంత్రి వెళ్తారన్నారు.. అదీ లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు దరఖాస్తులు తీసుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కలెక్టర్లు దరఖాస్తులు తీసుకునేవారని వెల్లడించారు. ప్రజావాణి గురించి గర్నవర్‌తో అర్ధసత్యాలు చెప్పించారన్నారు.ఆరు గ్యారంటీల్లో 13 హామీలున్నాయని చెప్పారు. మహాలక్ష్మి పథకంలో మూడు చెప్పి ఒక గ్యారంటీ అమలుచేశామని చెబుతారా అని ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీ అమలు లోపభూయిష్టంగా ఉన్నందునే గవర్నర్ ప్రసంగంలో చెప్పించలేదన్నారు. నిర్దిష్ట సమయంలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రైతులకు ఇచ్చిన నాలుగు హామీలు అమలు చేయడం లేదని చెప్పారు. డిసెంబర్ 9న అధికారంలోకి వస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. అయితే ప్రమాణ స్వీకారాన్ని ముందుకు జరిపి.. హామీల అమలును వాయిదా వేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలను ఎందుకు నిలబెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. వంద రోజుల్లో 60 రోజులు పూర్తయ్యాయ, ఇంకా 40 రోజులే ఉన్నాయని గుర్తుచేశారు. మరో పది రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుంది.. అప్పటివరకు సాగదీసి హామీల అమలు వాయిదా వేయాలని ప్రభుత్వం చూస్తున్నదని విమర్శించారు. ఎన్నికల కోడ్ వస్తే హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. చిత్తశుద్ధి ఉంటే హామీల అమలు గురించి గవర్నర్ ప్రసంగంలో ఉండేదన్నారు.రూ.500కే గ్యాస్, 200 యూనిట్ల వరకు కరెంట్ గురించి మాత్రమే ప్రస్తావించారని, మిగతా హామీలు వచ్చే ఏడాదిలో చేయలేమని అని చెప్పకనే చెప్పారని వెల్లడించారు.

## సంపాదకీయం

# నీటి పొదుపే మేటి పొదుపు

జీవన భద్రతకు నీరు, ఆహారం ఎంతో అవసరం. అయినా దీని గురించి సీరియస్‌గా ఉండడం లేదు. ప్రపంచం మొత్తం మీద వ్యవసాయ దిగుబడిలో 10 శాతం వరకు 600 మిలియన్ రైతులు సమష్టిగా అందిస్తుండగా, భారత దేశ రైతులు మాత్రం భూగర్భ జలాల నీటి మట్టాల వాస్తవ స్థాయి ఏమిటో పట్టించుకోకుండా విచక్షణా రహితంగా వినియోగించడం పరిపాటి అవుతోంది. ఇటీవల కాలంలో ప్రత్యామ్నాయ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతుల దృష్టి మళ్లిందని చెబుతున్నారు. కానీ వాస్తవానికి అదెంతవరకు సాధ్యమో తెలియడం లేదు. ఎందుకంటే 2 హెక్టార్ల కన్నా తక్కువ విస్తీర్ణం కలిగిన సాగు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులకు ఈ మార్పు చాలా కష్టమనిపిస్తోంది. మన దేశ వ్యవసాయ రైతు జనాభాలో 85% మంది వీరే ఉన్నారు. చిన్న, మధ్య తరహా వ్యవసాయ రైతుల జీవన విధానంలో అనేక సవాళ్లు ఎదురవుతున్నా 84% మంది రైతులు తమ భూమిని అమ్ముకోడానికి గానీ, ఇతర సంపాదన మార్గాల వైపు మళ్లడానికి గానీ ఇష్టపడడం లేదు. గ్రామీణ భారతంలో ఇటువంటి రైతులు 85% మంది తమ జీవన విధానం కోసం భూగర్భ జలాలపైనే ఆధారపడుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటడం వల్ల వచ్చే ప్రమాదాలపై వీరికి అవగాహన ఉండడం లేదు. పంజాబ్ రాష్ట్రంలో 76%, రాజస్థాన్‌లో 63%, తమిళనాడులో 40% వరకు భూగర్భ జలాలను అత్యధికంగా వాడడం జరుగుతోంది. ఈ వాడకం భూగర్భ జలాల రీఛార్జి అంటే తిరిగి నింపడం కన్నా ఎక్కువయ్యే ప్రమాదం ముంచుకొస్తోంది. 2020లో దేశంలో గృహ అవసరాల కోసం 54,000 బిలియన్ లీటర్ల నీరు అవసరమైనట్టు అంచనా. వ్యవసాయ రంగానికి 14 రెట్లు ఎక్కువ అవసరం అంటే 7,76,000 బిలియన్ లీటర్ల నీరు అవసరం.కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (సిఇఇడబ్లు) అంచనా ప్రకారం 2030 నాటికి వ్యవసాయ రంగానికి దేశంలోని జలాల్లో 87% డిమాండ్ ఉంటుందని తేలింది. ఈ కారణంగా మన పరిమిత జలవనరులపై ఒత్తిడి తప్పనిసరి అవుతుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు నీటి కేటాయింపులపై వివాదాలు పోటీ పడుతుంటాయి. ఆహారం, భూమి, నీరు, ఇంధనం రంగాలు కీలకంగా ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. జాగ్రత్తగా ఆలోచించకుండా ఏదో ఒక రంగంపై ఒత్తిడి పెంచితే మిగతా రంగాలపై విపరీత ప్రభావం పడుతుంది. భారత దేశ హరిత విప్లవంలో పంజాబ్, హర్యానాల్లో భూగర్భ జలాల ఆధారిత వ్యవసాయంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి సబ్సిడీలు అమలు చేయడం మనం చూస్తున్నాం. 2019లో వ్యవసాయ రంగానికి రూ. 80,000 కోట్ల నుంచి రూ. 91,000 కోట్ల వరకు విద్యుత్ సబ్సిడీలకు కేటాయించవలసి వచ్చింది. ఎక్కువ సాగు నీరు ఆధారమైన వరి, గోధుమ, చెరకు పంటలకు కనీస మద్దతు ధరల కల్పన లోనూ రాయితీలు తప్పనిసరి అయ్యాయి. అయినా నీటి పారుదల విధానాలు క్రమబద్ధీకరణ కాలేదు. విచక్షణా రహితంగా భూగర్భ జలాల వాడకం జరుగుతోంది. ప్రమాదకరస్థాయిలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. సాగునీటి నిర్వహణలో నిష్క్రియాత్మక విధానం ఫలితంగా 2030 లో 48 ట్రిలియన్ నుంచి 2050లో 138 ట్రిలియన్ రూపాయల వరకు ఖర్చు చేయవలసి వస్తుందని సిఇఇడబ్లు అంచనా వేసింది. రానున్న దశాబ్దాల్లో దేశంలో నీటి భద్రతను అభివృద్ధి చేయడానికి తద్వారా ఆహార వ్యవస్థలను బలోపేతం చేయడానికి మూడు దశలను సిఫార్సు చేశారు. మొదట ప్రభుత్వాలు%ౄ% ముఖ్యంగా రాష్ట్రాలు వ్యవసాయ నీటి పారుదల వ్యవస్థను, నీటి వినియోగ పద్ధతులను, అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. కచ్చితమైన వ్యవసాయం, సూక్ష్మబిందుసేద్యం, నీరు ఆవిరైపోకుండా ఆకులతో కప్పి ఉంచడం, నీటి వాడకంపై ఆడిటింగ్, ఘనపరిమాణ విలువ కట్టడం, తదితర సాంకేతిక విధానాలు అనుసరించాలని సూచించారు. ఇలాంటి విధానాల ద్వారా 20 నుంచి 47 శాతం వరకు సాగునీరు పొదుపు అవుతుందని సూచించారు. భారత దేశం ఇప్పటికే ఇలాంటి సమర్థవంతమైన నీటి పారుదల విధానాలను రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన ద్వారా 'ప్రతినీటి చుక్కకు ఎక్కువ పంట' అనే పథకం అమలు చేస్తోంది.ఈ సూక్ష్మ నీటిపారుదల విధానంలో 2022లో 7.2 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ భూమిని తీసుకొచ్చింది. నూతన ఆవిష్కరణలు, పెట్టుబడులను వేగవంతం చేయడం ద్వారా సుస్థిరమైన వాతావరణాన్ని తట్టుకునే వ్యవసాయాన్ని, ఆహార వ్యవస్థలను రూపొందించాలని గత ఏడాది జి20 దేశాల సదస్సు సంకల్పించింది. వ్యవసాయంలో పెట్టుబడులు, ఆవిష్కరణలు, రాయితీలతో నీటి పారుదలను, నీటి యాజమాన్యాన్ని అభివృద్ధి చేయడం ఎంతో కీలకం. రెండవది ఆహారం, భూమి, నీరు, విద్యుత్, విధానాలను అంతర్గతంగా అన్ని దశల్లోనూ ఏకీకృతం చేయడం అవసరం.వీటి రూపకల్పన, అమలు, పర్యవేక్షణల ప్రభావం మూల్యాంకనం చేయాలి. జలశక్తి, వ్యవసాయం, వ్యవసాయదారులసంక్షేమం, పునరుత్పాదక ఇంధనం, పెట్రోలియం, సహజవాయువు, విద్యుత్ తదితర సంబంధిత మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న పథకాలు, విధానాల ప్రణాళిక ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వంలో ఉన్న ఒక స్వతంత్ర వ్యవస్థ మార్గనిర్దేశం చేయగలదు.జాతీయ స్థాయిలో దీని అవసరం చాలా కీలకమైనప్పుడు ఇప్పటికే ఉన్న యంత్రాంగాల సామర్థం ఆధారంగా రాష్ట్రాలు కూడా తమ అవసరాలను అంచనా వేయగలుగుతాయి. ఉదాహరణకు ఒడిశా ప్రభుత్వం ప్లానింగ్ అండ్ కన్వెర్జెన్స్ డిపార్టుమెంట్ పేరున ఒక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఇది ఆయా శాఖల పథకాల ప్రయత్నాలను, విధానాలను వాటి సమగ్రత, సమర్థత కోసం సమన్వయం చేస్తుంది. 2018లో నీతి ఆయోగ్ అభివృద్ధి చేసిన కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (మిశ్రమ నీటి నిర్వహణ సూచిక) నీటి రంగంలోనే కాకుండా ఆహారం, ఇంధనం వంటి అనుసంధాన రంగాల పురోగతిని పరిగణిస్తుంది. ఆహార ఉత్పత్తి, భూమి, నీరు, విద్యుత్ వంటి క్లిష్టమైన మౌలిక అవసరాల పరస్పర చర్యలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా వాటిని పరిరక్షిస్తుంది. వ్యవసాయ సుస్థిరతకు, ఆహార భద్రతకు ఇవి చాలా అవసరం. మూడో అంశం క్లిష్టమైన భూగర్భజల వనరులను సుస్థిరం చేయడానికి సామాజిక నిర్వహణను మరింత పెంచడం తప్పనిసరి. వాతావరణ మార్పులు నీటి దుర్లభ్యతను అసమానంగా పెంచుతాయి. కాబట్టి నీటి వినియోగం నుంచి నీటి పరిరక్షణకు ఆలోచనా విధానంలో మార్పు కీలకం అవుతుంది. ఇది దేశంలో భూగర్భ జలాలు దోపిడీ కాకుండా సురక్షితంగా ఉంచుకునేలా చేయడమే కాక, 62% వ్యవసాయ సాగు నీటి పారుదలను కొనసాగేలా చేస్తుంది. ఎప్పటికప్పుడు తాజాగా స్థానికీకరించిన డేటా కూడా యథాతథ స్థితిని కొనసాగించడానికి ఎంతో కీలకం. నీటి భద్రత కోసం రూపొందించిన ప్రణాళికలో అటల్ భూజల్ యోజన అనే కేంద్ర పథకం ఈ దిశలో ఒక ముందడుగు వంటిది. ఈ మేరకు ఆయా స్థానిక సమాజాల ద్వారా గ్రామ పంచాయతీ స్థాయిలో కావలసిన డేటా సేకరించడమవుతుంది. ఈ పథకంలో ప్రధాన బాధ్యతల్లో ఒకటి నీటి భద్రత ప్రణాళికలను అభివృద్ధి చేసేలా గ్రామ సమాజాలకు శిక్షణ కల్పించడం. భూగర్భ జలాల పరిరక్షణ, వినియోగంలో ఆయా గ్రామస్థాయి సమాజాల ప్రాతినిధ్యం వల్ల గతంలో అనుకున్న సత్ఫలితాలు లభించాయి. ప్రభుత్వ పథకాల ద్వారా దీన్ని అభివృద్ధి చేయాలనుకోవడం సానుకూల చర్య అవుతుంది. 2030 నాటికి ఆహార భద్రతలో విజయం సాధించాలన్న లక్ష్యం నీటి నిర్వహణ పైనే భారీ ఎత్తున ఆధారపడి ఉంది. ప్రభుత్వ విధానాల రూపకల్పన, సవరణల్లో నీటి యాజమాన్యం అన్నది ప్రధాన అనుసంధానంలో భాగంగా అర్థం చేసుకున్నప్పుడే భవిష్యత్తులో నీటి, ఆహార భద్రతకు కీలకం అవుతుంది.

# అతిపెద్ద గిరిజన జాతర నాగోబా



నాగోబా జాతర ప్రపంచంలోని అతి పెద్ద గిరిజన జాతరల్లో ఒకటి. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నాగోబా జాతరలో సర్పజాతిని పూజించ డమే ఈ పండగ ప్రత్యేకత. ఈ అమావాస్య రోజు తమ ఆరాధ్య దైవమైన నాగోబా (శేష నారాయణ మూర్తి) పురివిప్పి నాట్యమాడు తాడని గిరిజనుల నమ్మకం. అమా వాస్య నాడు సరిగ్గా సాయంత్రం ఏడు గంటల నుంచి రాత్రి పన్నెండు గంటల మధ్య కాలంలో గిరిజన పూజారులకు తమ ఆరాధ్య దైవం ఆదిశేషువు కనిపిస్తాడనీ, వారందిం చే పాలు తాగి ఆశీర్వదించి అదృశ్య మవుతాడని గిరిజనులు విశ్వసి స్తారు. ఆదిమ గిరిజనుల్లో మేస్రం వంశీయుల ఆరాధ్యదైవం నాగోబా గోండుల దేవత. నాగోబా దేవాల యం ఆదిలాబాద్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ దగ్గర కెస్లాపూర్ గ్రామంలో ఉంది. కెస్లాపూర్‌లో జరిగే ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. కెస్లాపూర్ జనాభా 400కు మించదు. కాని పండగ నాడు లక్షలాది మందితో అది జనా రణ్యంగా మారుతుంది. జనవరి 21 నుంచి 28వరకు నిర్ణీత రోజుల పాటు గిరిజ నులు ఈ పండుగ జరుపు కుంటారు. ఏటా పుష్యమాస అమావాస్య రోజున జాతర ప్రారంభ మవుతుంది. నాగోబాను కొలిస్తే పంటలు బాగా పండుతాయని, శాంతి విరాజిల్లుతుందని, రోగాలు మటు మాయమ వుతాయని గిరిజనుల నమ్మకం.

నాగోబా చరిత్రను గోండు గిరిజ నులు రకరకాలుగా చెప్పు కుంటారు. పూర్వం మేస్రం కుటుం బానికి చెందిన నాగాయి మోతి రాణికి నాగేంద్రుడు కలలో కనిపించి సర్పం రూపంలో ఆమె గర్భాన జన్మిస్తానని చెప్పాడని, ఆ కల నిజమైందని గోండుల నమ్మకం. సర్పరూపంలోని నాగేంద్రునికి తల్లి అంటే రాణి తన తమ్ముడి కూతురు గౌరీతో వివాహం జరిపించింది. అత్త ఆజ్ఞ మేరకు గౌరీ భర్తను బుట్టలో పెట్టుకొని గోదావరికి ప్రయాణం కాగా, ఒకచోట పాము ఉడుం రూపంలో కనిపించగా ఆ ఊరు ఉడుంపూరైందని చెపుతారు. ఆ తరువాత గౌరి ధర్మపురి వద్ద గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లగా ఆమెను చూసి నాగేంద్రుడు మనిషి రూపంలోకి మారాడని, అయితే పేరు ప్రతిష్ఠలు కావాలో, సంప్రదాయం కావాలో తేల్చు కోమ నగా గౌరి సంప్రదాయాలను లెక్క చేయక పోవడంతో తిరిగి పాముగా మారాడని కథ. ఆ తరువాత ఉడుంపూర్ నుంచి గరిమెల వరకు అతనికోసం వెతికిన గౌరి గోదావరి లోనే సత్యవసి గుండంలో కలిసి పోయిందని, నాగేంద్రుడు ఆమె వెంట ఉంచిన ఎద్దు రాయిగా మారిందని భక్తుల విశ్వాసం. ఆ తరువాత పెళ్ళి అయిన ప్రతి జంటకు నాగేంద్రుడి సన్నిధిలో పరిచయం చేయాలని (పేథికొరి యాక్) చెప్పి నాగేంద్రుడు కెస్లాపూర్ గుట్టల్లోకి వెళ్లిపోయాడని చెప్తుంటారు. అదే కెస్లాపూర్ గ్రామంగా మారి పోయింది. నాగేం ద్రుడు వెళ్లిన గుట్ట వద్ద నాగోబా దేవాలయాన్ని నిర్మిం చారు. ప్రతి ఏటా పుష్య మాసం అమావాస్య రోజున నాగేంద్రుడు ప్రత్యక్షమ వుతాడని గిరిజనుల నమ్మకం. నాగోబా దేవతకు పూజలు మేస్రం వంశీయులే నిర్వహిస్తారు. మేస్రం వంశం కింద 22 తెగలు వస్తాయి. ఏడుగురు దేవతలను కొలిచే వారంతా మేస్రం వంశీయుల కిందికి వస్తారు. మడావి, మర్సకోల, పుర్క, మేస్రం, వెడ్మ, పంద్రా, పుర్వెత ఇంటి పేర్లు గలవారంతా మేస్రం వంశంలో వస్తారు.

వృత్తుల ఆధారంగా 17 శాఖలుగా చీలిన మోస్త్రం వంశస్థులలోని కటోడా దివాకర్ గారికి , ఘాడియా సంకేపాయిలర్ వాడే శాఖల వారు కేస్లాపూర్ జాతరకు 16 రోజుల ముందు పుష్యమాస పౌర్ణమికి ఒక రోజు ముందు తమ కులదైవాన్ని పుష్య అమావాస్య రోజున అభిషేకించడానికి పవిత్ర గోదావరి జలం తేవడానికి కాలినడకన బయలుదేరి వెళతారు. కేస్లాపూర్‌కు సుమారు వంద కిలో మీటర్ల దూరంలో ఉన్న కలమడుగు మండలం సమీపాన ఉన్న గోదావరి నదిలో హస్తమడుగు వరకు అరణ్యం గుండా నడచి వెళ్లి గోదావరి జలం కలశంతో తీసు కుంటారు. హస్తమడుగులో గిరిజనుల పూర్వులు స్నానం చేస్తుండగా నాగదేవత ప్రత్యక్ష మయి దర్శన మయిందనే నమ్మకంతో అక్కడి జలాన్ని పవిత్ర జలంగా గిరిజనులు భావిస్తుంటారు. పుష్య పౌర్ణమినాడు మేస్రం వంశీయులు 20 మంది గిరిజనులు వెంటరాగా కొత్త కుండలతో కడెం మండలం లోని గొడిసిర్యాల పరిసర ప్రాంతాల్లో ప్రవహిస్తున్న గోదావరి జలాన్ని తీసుకు వచ్చేందుకు బయలు దేరుతారు. దీంతో జాతర ప్రారంభమైనట్టే. ఆ జలాన్ని తీసుకు రావడానికి కెస్లాపూర్ నుంచి గోదావరి దాకా కాలినడకన 80 కిలోమీటర్లు వెళ్తారు. కెస్లాపూర్ చేరుకొని జాతర ప్రాంగణంలోని గిరిజనులు చెప్పుకునే ప్రాశస్త్యం గల మర్రి చెట్టు కింద విడిది చేసి అమావాస్య రోజు రాత్రి నాగోబాకు కొత్త కుండల్లో గోదావరి నుంచి తెచ్చిన నీళ్లతో అభిషేకం చేస్తారు. తరువాతే క్షీరాభిషేకం చేసి గిరిజన ఆచారాల మేరకు పూజలు నిర్వహిస్తారు.

జాతరకు వచ్చే మేస్రం వంశీయులు వేలాది మంది ఉన్నా వారు వంట చేసుకునేది మాత్రం 22 పొయ్యిల మీదే. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రహరీ గోడ లోపల, గోడకు చుట్టూ దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక అరలు (దుగుడు) ఉన్నాయి. ఆ దీపాల కాంతుల వెలుగులో 22 పొయ్యిల్లో మేస్రం వంశీయుల వంతుల వారిగా వంటలు చేసుకుంటారు. మిగితా జాతుల వారు ఎక్కడైనా వంట చేసుకోవచ్చు. ఇచ్చోడ మండలం సిరికొండలోని గుగ్గిల్ల వంశీయులు మాత్రమే నాగోబా కోసం కుండలు తయారు చేయడం ఆచారంగా వస్తోంది. పుష్యమాసంలో నెలవంక కనిపించిన తరువాత మెస్రం వంశీయులు ఎడ్ల బండ్లలో సిరికొండకు వస్తారు. అక్కడి గుగ్గిల్ల వంశస్థులైన కుమ్మరి ఇళ్ళకు వెళ్లి, కుండలు తయారు చేయాలని కోరుతారు. వంటల కోసం రెండు పెద్ద కుండలు, (కాగులు), వాటిపై కప్పిపెట్టేందుకు పాత్ర (చిప్పలు), దీపాంతలు, నీటికుండలు కలిపి తయారీకి ఆర్డర్ ఇస్తారు. మేస్రం వంశీయులు ఈ కుండల్లోనే గంగా జలాన్ని తీసుకురావడమే కాకుండా, వంట చేసి జాతరలో భక్తులకు భోజనం పెడతారు. కేస్లాపూర్‌కు ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని ఇంద్రవెల్లిలో ఆగి, అక్కడ వెలిసిన ఇంద్రాదేవికి సామూహికంగా పూజలు జరుపుతారు. ఇక్కడి నుంచి కేస్లాపూర్ చేరి ఆలయానికి కొద్ది దూరంలో ఉన్న మర్రిచెట్టు కింద నాలుగు రాత్రులు, ఒక పాకలో మూడు రాత్రులు సామూహిక పూజలు జరిపి కేస్లాపూర్ మందిరానికి వాయిద్యాలతో ఊరే గిస్తూ తెచ్చి ఆలయం వద్ద ఉన్న మర్రి చెట్టుపై పవిత్ర జలకలశం భద్రపరిచి, పది కిలోమీటర్ల దూరం లోని సిరికొండ చేరుకుంటారు. సరిగ్గా పుష్య అమావాస్య రోజున కలశం భద్ర పరిచిన మర్రిచెట్టు దగ్గర బావినీరు మట్టి కలిపి ఒక పుట్టను తయారు చేసి ఆలయం పక్కన ఉన్న పూల మందిరాన్ని ఆ మట్టితో అలికి అమావాస్య అర్థ రాత్రి కలశంలో ఉన్న జలంతో ఆలయంలో ఉన్న నాగదేవతను అభిషేకిస్తారు. గోదావరి నదినుంచి తెచ్చిన జలంతో నాగోబా విగ్రహాన్ని శుభ్ర పరుస్తారు. ఆలయాన్నంతా శుద్ధి చేస్తారు. బాజా భజంత్రీలతో ఆలయ ప్రాంగణంలో పూజా కార్య క్రమాలకు నిర్వహిస్తారు. ప్రత్యేక పూజ సమయంలో మొలకెత్తిన నవ ధాన్యాలను తెస్తారు. ఒక రాగి చెంబులో పాలను తీసుకుంటారు. నవ ధాన్యాలు, మొలకలు, పాలు అన్నిటికీ ఒక కొత్త రుమాలుతో కప్పి పుట్టపైన ఉంచుతారు. పుట్టమీది రుమాలు 'పైకెత్తినట్లు' కనిపిస్తే పూజా కార్యక్రమాలను ఆరం భిస్తారు. ఇప్పటికీ నాగ దేవుడు రాగి చెంబులోని పాలు తాగు తాడనే విశ్వాసం వారిలో ఉంది. మెస్రం వంశస్థుల్లో వివాహమైన నూతన వధువులను తప్పక కేస్లాపూర్‌లో నాగోబా దేవుని వద్దకు తీసుకెళతారు. ఆమె చేత ఆ దేవునికి పూజ చేయించి వధువును పరిచయం చేస్తారు. దీన్నే 'భేటింగ్ కీయ్‌వాల్' అంటారు. వధువులు ఇంటి నుంచి ఎడ్లబండి వెనుక వెదురు బుట్టలో పూజ సామాగ్రిని ఉంచుకుని, కాలినడకన బయలు దేరతారు. కేస్లాపూర్‌లోని నాగోబా గుడిని చేరుకుంటారు. పరిచయం చేయాల్సిన వధువులను 'భేటి కొరియాడ్' అని పిలుస్తారు. పూజలకు ముందు నాగోబా దేవుని దగ్గరకు వారిని తీసుకెళ్లి పరిచయం చేస్తారు. అక్కడి నుంచి శ్యాంపూర్ లోని (బోడుందేవ్) జాతర అయ్యాక ఎవరి గృహాలకు వాళ్లు వెళతారు.

గతంలో మారుమూల గ్రామాలకు ఎలాంటి సౌకర్యాలు లేవు. నాగరి కులంటేనే ఆదివాసులు పరుగెత్తే వారు. గిరిజనుల వద్దకు అధికారు లెవరు వెళ్లేవారు కాదు. అప్పుడే భూమి కోసం, విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి కొమురం భీం మరణించాడు. ఈ సంఘటనతో ఉలిక్కిపడ్డ నిజాం ప్రభువులు గిరిజన ప్రాంతాల పరిస్థి తులు, గిరిజనుల స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు ప్రముఖ మానవ పరిణామ శాస్త్రవేత్త ప్రొఫెసర్ హైమన్‌డార్ఫ్ ను ఆదిలాబాద్ జిల్లాకు పంపగా, కొండలు, కోనలు దాటి వచ్చే గిరిజనుల సమస్యలను తెలుసు కొని పరిష్కరించేందుకు జాతరలో దర్బార్‌ను ప్రొఫెసర్ 1942లో మొదట నిర్వహించాడు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నారు. జాతర చివరి రోజున జరిగే ఈ దర్బార్‌కు గిరిజన పెద్దలు, తెగల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతూ ఉంటారు. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్‌లో ఫిబ్రవరి 9 నుంచి జాతర నున్నారు. మెస్రం వంశీయుల పీఠాధిపతి వెంకట్‌రావ్ పటేల్, పెద్దలు చిన్ను పటేల్ ఆధ్వర్యంలో సంప్రదాయ పూజలు, కార్యక్ర మాలు, మెస్రం వంశీయులు నిర్వహించే మహా పూజలతో పాటు రోజువారీ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పెరుగుతున్న సైబర్ నేరగాళ్లు

భారతదేశంలో సైబర్ నేరాలు ఏ విధంగా విజృంభిస్తున్నాయో అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. జాతీయ నేర గణాంక సంస్థ ( నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) గణాంకాల ప్రకారం 2011లో ఐటి అక్ట్ కింద 1791 సైబర్ నేర కేసులు నమోదైతే, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి.ఒక్క ఏడాదిలోనే 60% పెరుగుదల నమోదైంది. 2008లో దేశవ్యాప్తంగా 288 సైబర్ నేరాలు నమోదైతే, 2009లో 420, 2010లో 966, 2011లో 1791, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. అంటే సైబర్ నేరాల తీవ్రత ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని స్పష్టమవుతోంది. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ సెక్షన్) ప్రకారం 2011లో 422 సైబర్ నేరాలు నమోదైతే, 2012లో 601 సైబర్ నేర కేసులు నమోదయ్యాయి. అంటే ఒక్క ఏడాది వ్యవధిలో 42.4 శాతంత పెరుగుదల నమోదయిందం టే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. డబ్బు వ్యవహారాలు ఆన్‌లైన్ అయ్యేకొద్దీ,ఆర్థిక నేరాలు తీవ్రమవుతున్నాయి. ఆర్‌బీఐ నివేదిక ప్రకారం 2021- 22 లో రూ.60,414 కోట్ల మేర సైబర్ మోసాలు చోటుచేసుకున్నాయి. సైబర్ మోసగాళ్ల వల్ల డబ్బు కోల్పోయిన 75శాతం మంది బాధితులకు ఆ సొమ్ము తిరిగి రావడం లేదు. లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సైబర్ నేరాల బాధితులను మూడేళ్ల పాటు సర్వే చేయగా, వారిలో 74 శాతం మందికి ఇప్పటికీ డబ్బు వాపస్ కాలేదని తెలిసింది. 33 శాతం మంది తమ బ్యాంక్ అకౌంట్, డెబిట్ లేదా క్రెడిట్‌కార్డు పాస్‌వర్డ్స్, ఆధార్, పాన్‌కార్డు నంబర్లను కంప్యూటర్‌లో దాచుకున్నారు. 11 శాతం మంది ఈ వివరాలు అన్నింటిని మొబైల్‌లో భద్రపరచుకున్నట్లు చెప్పారు. దీంతో సులభంగా వంచకులు, హ్యాకర్లు చేతికి అందడంతో వంచనకు గురిఅవుతున్నారు. సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సైబర్ దాడుల నుంచి ప్రభుత్వ, ప్రైవేటు మౌలిక సదుపాయాలను పరిరక్షించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ ఇంటర్నెట్ భద్రత విధానం-2013ను రూపొందించి, విడుదల చేసింది. తద్వారా సైబర్ భద్రత విధానం కలిగిన కొద్ది దేశాల్లో ఒకటిగా భారత్ నిలిచింది. నూతన విధానం కింద 14 సరికొత్త అంశాలను లక్ష్యాలుగా ప్రకటించింది.దేశ ఇంటర్నెట్ అస్థిరతను, ఆర్థిక అస్థిరతతో సమానంగా భావిస్తున్నట్లు పేర్కొంది. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో కొన్ని లక్షల మంది ఇంటర్నెట్ భద్రతా నిపుణులతో కూడిన సమర్థ సిబ్బంది వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. సాంకేతిక శిక్షణ, సామర్థ్య నిపుణులతో ఈ లక్ష్యాన్ని సాధించాలని నిర్దేశించింది. . అన్ని విధాలుగా సైబర్ భద్రతకు సంబంధించి ఎదురవుతున్న సమస్యల్ని పరిష్కరించడం కోసం ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను తీసుకురావాల్సిన అవసరాన్ని గుర్తించారు. దేశంలోని వివిధ స్థాయిల్లో సైబర్ భద్రతతకు వాటిల్లే ముప్పును ఎదుర్కొనేందుకు వీలుగా యంత్రాంగాలను ఏర్పాటు చేయాలని జాతీయ ఇంటర్నెట్ భద్రత విధానం సూచిస్తోంది. సైబర్ భద్రతకు సంబంధించిన అన్ని వ్యవహారాలను ఒక జాతీయ నోడల్ ఏజెన్సీతో కలిసి సమన్వయం చేసుకుంటూ ఈ యంత్రాంగాలు పనిచేయాల్సి ఉంటుంది.సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి,తస్మాత్ జాగ్రత్త అని పోలీసులు ప్రజలకు పదేపదే హెచ్చరిస్తున్నారు. అయినా కొందరు అమాయకులు వారి ఉచ్చులో పడి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. లాటరీలు,రివార్డులు, జాబ్స్, కమీషన్లు,డిస్కౌంట్ల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ప్రజలకు ఆశచూపి, నిలువునా ముంచుతున్నారు. బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని,ఆధార్ నంబర్ చెప్పండి,మీ మొబైల్‌కు వచ్చిన ఓటీపీ చెప్పండి,మీ ఏటీఎం పనిచేయడం లేదని,మీరు కారు గెలుచుకున్నారని, మనీ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని, ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తూ తెలియకుండానే డబ్బులు కాజేస్తున్నారు. ఆన్‌లైన్ మోసాలే కాకుండా సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రభుత్వం గ్రామాలు,పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్‌లలో విస్తృతంగా అవగాహన కల్పిస్తుంది. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి, వివరాలు, తెలియజేస్తే 24గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందని పోలీసులు వివరిస్తున్నారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలి, అప్పుడే న్యాయం జరుగుతుంది. మొబైల్‌కు వచ్చిన ఓటీపీ ఎవరికీ చెప్పొద్దు.అనవసర సమయాల్లో ఇంటర్నెట్ ఆఫ్ చేయడం మంచిది.గుర్తుతెలియని వ్యక్తులు పంపిన లింకులను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదు. అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించుకోవాలి. బహుమతులు, లాటరీలు గెల్చుకున్నారంటూ వచ్చే సందేశాలను గుడ్డిగా నమ్మవద్దు.వర్క్ ఫ్రం హోం ఉద్యోగం కల్పిస్తామని చెప్పే వారితో జాగ్రత్తగా ఉండాలి. బయటి ప్రాంతాల్లో ఉచిత వైఫై ఉపయోగించకపోవడం మంచిది. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు అప్‌లోడ్ చేయకపోవడం ఉత్తమం. గోప్యత పాటించాలి. అప్పుడే సైబర్ నేరాలు తగ్గి, ఎవరి చేతిలో మోసపోకుండా ఉంటాం.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...


# ఘనంగా కామ్రేడ్ ఉమ్మనేని లక్ష్మీనారాయణ వర్ధంతి


**- నివాళులర్పించిన సిపిఎం పార్టీ నాయకులు**

**వాస్తవ నేస్తం,బోనకల్:** మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామంలో ఉమ్మనేని లక్ష్మీనారాయణ 13వ వర్ధంతి గురువారం స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత జెండా ఎగరవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ సర్పంచి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాదినేని నారాయణ, స్థూపానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాదినేని నారాయణ మాట్లాడుతూ.. లక్ష్మీనారాయణ పార్టీలకు అతీతంగా పని చేశారని పార్టీ ఏ పిలుపునిచ్చిన తూచా తప్పకుండా అనేక కార్యక్రమాల్లో పాల్గొనేవారని కుల బేధాలు లేకుండా అందరితో సమానంగా ఉండేవారని అన్నారు. లక్ష్మీనారాయణ మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సంవత్సరం కూడా ఒకరికి పేదవారికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రరావు, సిపిఎం పార్టీ గ్రామ సెక్రెటరీ




కార్యదర్శి ఏడునూతల లక్ష్మణరావు, కోట కాటయ్య, కళ్యాణపు బుచ్చయ్య, కళ్యాణపు నాగేశ్వరరావు, పుచ్చకాయల వలరాజు, వార్డ్ మెంబర్ పొన్నం రాంబాబు, సొసైటీ డైరెక్టర్ కళ్యాణపు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్ట మైసమ్మ దేవాలయం వార్షికోత్సవ మహోత్సవం



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** ఓల్డ్ హఫీజ్ పేట్, శ్రీసాయి రామ్ కాలనీ లోని కట్ట మైసమ్మ దేవాలయం (నవమ) 9వ వార్షికోత్సవ మహోత్సవం నిర్వహించారు. దేవాలయంలో గురువారం ఉదయం శ్రీ గణపతి హెూమం, శ్రీ గణపతి పూజ, శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి , భారాస హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, దేవాలయ కమిటీ అధ్యక్షులు బోయిని శంకర్ యాదవ్ , ప్రధాన కార్యదర్శి కైతాపురం పాపయ్య , కోశాధికారి కైతాపురం జితేందర్ , బీజేపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేష్ యాదవ్,బీజేపి జిల్లా అధికార ప్రతినిధి మారం వెంకట్ , బీజేపి హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రావు , బీజేపి మియాపూర్ డివిజన్ అధ్యక్షులు మాణిక్ రావు , బీజేపి జిల్లా మజ్దూర్ మోర్చా అధ్యక్షులు ఆళ్ల వరప్రసాద్ , బీజేపి జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్ , బీజేపి నాయకులు నవీన్ , కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## రమణాచారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిడికిటి గోపాల్ చౌదరి



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు పిడికిటి గోపాల్ చౌదరి నేడు విశ్రాంత ఐఏఎస్ అధికారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ సలహాదారులు కెవి రమణాచారి జన్మదిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పిడికిటి గోపాల్ చౌదరి మాట్లాడుతూ ప్రతి క్షణం ప్రజా సేవకు పరితపిస్తూ అనునిత్యం ప్రగతికి కృషి చేస్తున్న కెవి రమణాచారి కలకాలం ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులతో ప్రజాసేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు.

## మున్సిపాలిటీ కార్మికుల వేతనం పెంచాలి



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు పెంచిన వెయ్యి రూపాయల వేతనం మున్సిపాలిటీ కార్మికులందరికీ అమలు చేయాలని గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ.. కార్మికులకు పెంచినటువంటి వెయ్యి రూపాయలు నామమాత్రపు పెంపు అని అనేక సంవత్సరాల నుంచి మునిసిపాలిటీ ల్లో పని చేస్తున్నటువంటి కార్మికులకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పర్మనెంట్ చేస్తామని ఔట్సోర్సింగ్ విధానం లేకుండా రద్దు చేస్తామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కూడా అదే పద్ధతిని ఆవలంబిస్తూ కంటి తుడుపు చర్యగా రూ.1000 పెంచడం చాలా బాధాకరం అని అన్నారు. పెంచిన వెయ్యి రూపాయలు శానిటేషన్ కార్మికులకే కాకుండా అందరికీ వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు, శ్రీనివాస్, సువర్ణ, నర్సింలు, రాజేష్ లక్ష్మీనారాయణ, నరసన్న మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెల బహుకరణ



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట మండలం మద్దికుంట గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నటువంటి ఒక పేదింటి యువతి వివాహానికి పుస్తె మెట్టలు అందించగలరని మన సమాజం ఫౌండేషన్ నిర్వాహకులకు అందజేశారు. మన సమాజం ఫౌండేషన్ స్థాపించిన నాటి నుండి అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించినట్టు పేదింటి ఆడపడుచు వివాహాలకు పుస్తె మెట్టలు, విద్యార్థులకు రాత పుస్తకాలు పరీక్ష ప్యాడ్లు, వృద్ధులకు దుప్పట్లు, అత్యవసర సమయంలో రక్తదానం లాంటి కార్యక్రమాలు ఎన్నో చేసినట్టు తెలియజేశారు. మన సమాజం ఫౌండేషన్ సభ్యుల అందరి సహకారంతో భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్, సందీప్ కుమార్, విజ్జేశ్వర్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# గావ్ చలో ఘర్ చలో కార్యక్రమంలో పాల్గొన్న పులిమామిడి రాజు

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సంగారెడ్డి మండలంలోని తాళ్ళ పల్లి గ్రామంలో బీజేపీ తలపెట్టిన గావ్ చలో ఘర్ చలో కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ నిధి, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధాన మంత్రి ముద్ర యోజన, డిజిటల్ ఇండియా, ఉచిత బియ్యం పంపిణి ఉచిత గ్యాస్ పంపిణి మొదలగు పథకాలను ప్రజలకు వివరించారు. నరేంద్ర మోదీ మన దేశానికి ఎన్నో రకాల సేవలను నిస్వార్థ%శీ%గా అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి మండల అధ్యక్షులు పాపన్న, బీజేవైఎం మండల అధ్యక్షులు సాయి తేజ, సోషల్ మీడియా ఇంచార్జ్ గుర్రం అజయ్, బీజేవైఎం జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ ప్రమోద్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు సూర్య నాయక్,



బూత్ అధ్యక్షులు ఆంజనేయులు , బీజేపీ వార్డు మెంబర్ మణికంఠ, వెంకన్న, సత్తన్న, శ్రీధర్, దత్తు గౌడ్, వెంకటేశం, సత్యనారాయణ మరియు పీఎంర్ యువసేన అధ్యక్షులు కర్చర్ల హరీష్ కుమార్, రాగం అనిల్, గుణాకర్, చిన్న, నల్ల సాయి కిరణ్, తాలెల్మ రాము, వెంకట్, సోమశంకర్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టిన స్పెషల్ ఆఫీసర్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** జిన్నారం గ్రామంలో శానిటేషన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం స్పెషల్ ఆఫీసర్ రాములు, ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్ ఆధ్వర్యంలో గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగర శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. గ్రామంలో పరిసరాలు పరిశు భ్రతగా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలపై ఉందని దానికోసమే ప్రతిరోజు గ్రామ అభివృద్ధికి స్పెషల్ డ్రైవ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లక్ష్మీ కాంత్ రెడ్డి, జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యనగండ్ల నరేందర్, దోమడుగు రమేష్, పల్నాటి భాస్కర్, ఎర్రవల్లి ప్రవీణ్, కోరాబోయిన నర్సింలు, ఎర్రవలి బాలు, గోకర్ శ్రీధర్గౌడ్, గోపగోని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధం పై దృష్టి సారించాలి




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** మునిపల్లి మండల పరిధిలోని గార్లపల్లి గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి దశరథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నైపుణ్యతను తెలియపరిచేందుకు సందర్శనలు

**- గ్రామపంచాయతీని సందర్శించిన భాష్యం బ్రుక్స్ విద్యార్థులు**



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలో విద్యార్థులకు వారి యొక్క నైపుణ్యతను తెలియపరచడానికి గడ్డపోతారం, గ్రామపంచాయతీలోని సందర్శన కార్యక్రమం నిర్వహించారు. భాష్యం బ్రుక్స్ పాఠశాల 6,7వ తరగతి చదువుతున్న విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం గడ్డపోతారం గ్రామ పంచాయతీని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న తరగతి గదులలో, డిజిటల్ విద్య గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ పనితీరు విధానాన్ని అక్కడ పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు జయశ్రీ,అఫ్రీన్, నిర్మల, సరిత, విఖ్యాతి, లక్ష్మి, సోనీ, ప్రదీప్, మోహన్, ద్రాక్షి వేణి పాల్గొన్నారు.

## అభివృద్ధికి నా మద్దతు ఎప్పుడు ఉంటుంది:

**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**

**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బాచుపల్లి కి చెందిన ఏబీఆర్ ప్రణవ్ ఆంటిలియా నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులుగా నియమితులైన జి.మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి. నాగేశ్వర్ రావులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుబ్బారావు ఆధ్వర్యంలో నేడు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద నూతనంగా ఏర్పడిన



సంక్షేమ సంఘ అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కాలనీ అభివృద్ధిలో నా మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు.

## ఉద్యమకారుడు భీరయ్య యాదవ్ కు ఎంపీ టికెట్ ఇవ్వాలి



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** ఉద్యమకారుడు భీరయ్య యాదవ్ కు ఎంపీ టికెట్ ఇవ్వాలి రజక సంఘం జిల్లా అధ్యక్షులు నామాల నాగేష్ డిమాండ్ చేశారు. గురువారం రజక సంఘం సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. బీసీ లకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ ఇవ్వాలన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు పార్లమెంట్ సీట్లు కేటాయించాలన్నారు. తెలంగాణా ఉద్యమ కారులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ టికెట్ ను బీరయ్య యాదవ్ కు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో రజక సంఘం జిల్లా అడ్వైజర్ పట్లూరి నర్సింలు, మండల ప్రెసిడెంట్ అందిపురం రాజు, సాయి, దేవా శ్రీనివాస్, రాములు, మంగమ్మ, బుచ్చమ్మ, అంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందించిన దేవేందర్ రాజ్




**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్ చెరు పట్టణంలో నివసించే అనంతయ్య కుటుంబానికి ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మన్, పటాన్చెరువు మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవేందర్ రాజు అండగా నిలిచారు. ఇంటి నిర్మాణం కోసం 15 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



# స్థానిక వార్తలు

## నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్‌కి వినతిపత్రం అందజేత



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ని గురువారం రీసోర్స్ పర్సన్స్ (ఆర్.పీ) ల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ, ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నివాసంలో కలిసి వారి సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్, అల్వల్ భాస్కర్, నాగరాజు, కవిత, సువర్ణ, రాధ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్‌కు మెమరాండం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్పల్లి సర్కిల్ లోని హైదర్ నగర్ డివిజన్, అల్విన్ కాలనీ డివిజన్, వివేకానంద నగర్ డివిజన్, కూకట్పల్లి డివిజన్ (పార్ట్) లలోని వివిధ సమస్యలపై, చేయవలసిన అభివృద్ధి పనులపై మెమోరాండం ను కూకట్పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని నేడు శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు తో కలిసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు కుట్టు మిషన్లు అందజేత




**వాస్తవ నేస్తం,వైరా:** లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు ఎంతోమంది లబ్ధి పొందారని అటువంటి నిరుపేదలకు ఆర్థికంగా ఎదుగుతారని సేవ చేయాలని సదుద్దేశంతో వారికి సహాయం చేయాలని ఉద్దేశంతో పర్పుల్ డీఎన్ఏ సొసైటీ స్థాపించడం జరిగిందని పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వివిధ రకాలైన సేవా కార్యక్రమాలు చేయడానికి సంస్థ ముందుకు వస్తుందని విద్యార్థుల భవిష్యత్తును తీర్చే విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని, నేడు జరిగిన కార్యక్రమంలో 97,500 విలువచేసే 15 కుట్టుమిషన్లు ఆయన అందజేసినారు. సొసైటీ చేసేటువంటి సేవా కార్యక్రమాలకు వైరా లయన్స్ క్లబ్ వారి సహకారంతో రాబోయే రోజుల్లో వారితో కలిసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపినారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇంటింటికి రామయ్య ఫోటోలు

**కరీంనగర్ :** అయోధ్యలో బాల రామయ్య కొలువుదీరిన వేళ అందరి అడుగులు రామయ్య దర్శనం కోసమే అన్నచందంగా ఉంది. తాజాగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అయోధ్య రాముడు ప్రతి ఇంటా కొలువుదీరబోతున్నడు. ముఖ్యంగా అయోధ్యలో రామ మందిర ప్రాణ:ప్రతిష్ట ప్రారంభమైనప్పటి నుండి తెలంగాణలో ప్రత్యేకించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్యధికులు అయోధ్య వెళ్లాలని, శ్రీరామ చంద్రుడిని దర్శించాలని ఆశిస్తున్న వారే ఎక్కువ. ఈ నేపథ్యంలో రాములోరి ప్రతి భక్తుడి ఇంటికి అయోధ్య రామయ్య రాబోతున్నడు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ఆధ్వర్యంలో ఇంటింటా కొలువు దీరేలా అయోధ్య రామయ్య చిత్రపటాలను తయారు చేయించారు. అందుకోసం తన పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంత మంది ఓటర్లున్నారు? ఎన్ని కుటుంబాలున్నాయి? అందులో అయోధ్య రామయ్యను తలిచి కొలిచే వాళ్లెందరున్నారు? అనే వివరాలను సేకరించారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న రామయ్య భక్తుల ఇంటి ఇంటికి అయోధ్య రామయ్య చిత్ర పటాన్ని పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. దీనిని దృష్టి లో ఉంచుకుని 4 లక్షల 21 వేల 11 వందల అయోధ్య రాముడి చిత్ర పటాలను తయారు చేయించారు బండి సంజయ్.. ఇప్పటికే లక్షకుపైగా రామయ్య చిత్ర పటాలు సిద్ధం కావడంతో ఇంటింటికీ చేరవేసే పనిలో కాషాయ శ్రేణులు నిమగ్నమయ్యాయి. ఈ పంపిణీ కార్యక్రమంలో నేను సైతం అంటూ బండి సంజయ్ తో పాటు రామయ్య భక్తులు పాల్గొననున్నారు.

## నామినేటెడ్ ఆశలు...

**మెదక్ :** అధికారాన్ని అడ్డుపెట్టుకోవాలని పదేళ్లు.. ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ అలియాస్ బీఆర్ఎస్ ఇప్పుడు అదే అధికారం అడ్డుపెట్టుకు కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాలతో ఇబ్బందులు పడుతోంది. కాంగ్రెస్ పార్టీ వేస్తున్న గాలానికి గులాబీ నేతలు ఒక్కొక్కరుగా చిక్కుతున్నారు. తాజాగా పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్‌నేత కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

# గులాబీకి దీటుగా కాంగ్రెస్ సభ






**నల్గొండ :** నల్గొండలో బీఆర్ఎస్‌కు పోటీగా భారీ సభకు ప్లాన్ చేస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఎంపీ అభ్యర్థుల ఎంపికపై సమావేశమైన పీఈసీ.. లోక్‌సభ ఎన్నికలతో పాటు తాజా రాజకీయ అంశాలపైనా చర్చించింది. కాళేశ్వరం కుంగిన అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఈ సందర్భంగా పార్టీ నేతలకు స్పష్టంచేశారు సీఎం రేవంత్‌రెడ్డి.నల్గొండలో బీఆర్ఎస్‌కు పోటీగా భారీ సభకు ప్లాన్ చేస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఎంపీ అభ్యర్థుల ఎంపికపై సమావేశమైన పీఈసీ.. లోక్‌సభ ఎన్నికలతో పాటు తాజా రాజకీయ అంశాలపైనా చర్చించింది. కాళేశ్వరం కుంగిన అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఈ సందర్భంగా పార్టీ నేతలకు స్పష్టంచేశారు సీఎం రేవంత్‌రెడ్డి.అసెంబ్లీ ఎన్నికల్లో సత్తాచాటిన హస్తం పార్టీ. పార్లమెంటు ఎన్నికల్లోనూ అదే జోరు కొనసాగించాలనుకుంటోంది. అయితే టికెట్ ఆశించే నేతల జాబితా భారీగా ఉండడంతో.. అభ్యర్థుల వడపోతపై దృష్టిసారించింది అధిష్ఠానం. టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గాంధీ భవన్‌లో సమావేశమైన ప్రదేశ్ ఎన్నికల కమిటీ.. పార్లమెంటుకు పోటీచేసే అభ్యర్థుల జాబితాపై చర్చించింది. నియోజకవర్గాల వారీగా ఇద్దరు లేక ముగ్గురు నేతలను పీఈసీ ఎంపిక చేసి ఆ జాబితాను కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీకి పంపుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన ఈ విధానాన్నే పార్లమెంటు ఎలక్షన్స్‌లోనూ ఫాలో అవుతోంది హస్తం పార్టీ. పీఈసీలో కీలక అంశాలపై మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో 15 లోక్‌సభ స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని చెప్పారు.టికెట్ ఆశించే నేతల సంఖ్య వందల సంఖ్యలో ఉండడంతో అభ్యర్థుల ఎంపిక.. పార్టీకి కష్టంగా మారినట్టు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు 309 మంది నేతలు దరఖాస్తు చేసుకున్నారు. అయితే గెలిచే అవకాశం ఉన్నవారికే టికెట్లు ఇస్తామని పీఈసీ సభ్యుడు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. దరఖాస్తు చేయనివారి పేర్లనూ పరిశీలిస్తామని.. అభ్యర్థుల ఎంపికలో అధిష్ఠానానిదే తుది నిర్ణయమని తేల్చిచెప్పారు. రానున్న ఎన్నికల్లో 13 సీట్లకు తగ్గకుండా ఎంపీ సీట్లు గెలవడానికి కృషి చేయాలని కాంగ్రెస్ పీఈసీ తీర్మానం చేసింది. అభ్యర్థుల ఎంపికతో పాటు తాజా రాజకీయ అంశాలపైనా చర్చ జరిపారు నేతలు.కాళేశ్వరం కుంగిన అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని.. పార్టీ నేతలను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బీఆర్ఎస్ సభకు పోటీగా నల్గొండ పార్లమెంట్ పరిధిలో 2 లక్షల మందితో సభ పెట్టాలని కోరారు మంత్రి కోమటిరెడ్డి. ఈ సభకు ప్రియాంక గాంధీని పిలవాలని నిర్ణయించారు. ఇక కాంగ్రెస్‌కు పరిపాలన చేతకాలేదన్న బీఆర్ఎస్ కౌంటర్ ఇచ్చారు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. ఓవైపు పార్లమెంటు ఎన్నికలకు సన్నద్ధం అవుతూనే మరోవైపు బీఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కొవాలని నిర్ణయించింది కాంగ్రెస్ పార్టీ. అందులో భాగంగానే పీఈసీలో నేతలు చర్చలు జరిపినట్టు తెలుస్తోంది.

# 16 ప్రాంతాల్లో ఫ్రీ వైఫై








**హైదరాబాద్ :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర. నాలుగు రోజుల పాటు సాగనున్న ఈ జాతరకు దేశ, విదేశాల నుంచి దాదాపు కోటి మంది వరకు భక్తుల వరకు వస్తారని అంచనా.ములుగు జిల్లాలోని అటవీ ప్రాంతంలో జరిగే ఈ జాతరలో కమ్యూనికేషన్ సేవలు ఎంతో ముఖ్యం కానున్నాయి. సెల్ ఫోన్ సిగ్నల్స్ నుంచి ఇంటర్నెట్, వైఫై సేవలు చాలా కీలకం కాగా.. సరైన సిగ్నలింగ్ వ్యవస్థ లేక అక్కడికి వెళ్లే భక్తులకు తరచూ ఇబ్బందులు తలెత్తుతుంటాయి.దీంతో ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ ఎల్) మేడారం మహాజాతరలో మెరుగైన సేవలందించేందుకు సిద్ధమైంది. జాతరలో సిగ్నలింగ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు భక్తులకు ఉచిత వైఫై సేవలందించేందుకు కసరత్తు చేస్తోంది.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే 16 ప్రధాన ప్రాంతాల్లో అక్కడి జనాలంతా ఉచితంగా వైఫై సేవలు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు మేడారం మహాజాతరలో ఇప్పటికే యాక్షన్ స్టార్ట్ చేసింది.మేడారం మహాజాతర అటవీ ప్రాంతం నడి మధ్యలో జరుగుతుంది. ఇక్కడి భక్తులకు సేవలందించేందుకు ప్రైవేటు సంస్థలకు చెందిన ఒకట్రెండు టవర్లు ఉండగా.. బీఎస్ఎన్ఎల్ గతంలోనే ఐదు చోట్లా టవర్లను ఏర్పాటు చేసింది.వరంగల్ నుంచి మేడారం వెళ్లే మార్గంలోని పస్రా, వెంగళాపూర్, ప్రాజెక్టునగర్, నార్లాపర్, మేడారం ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద పర్మినెంట్ స్ట్రక్షర్లు ఏర్పాటు చేసింది. వనదేవతలను దర్శించుకునే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటం తో అక్కడ సిగ్నలింగ్ సమస్యలు తలెత్తుతున్నాయి.వరంగల్ నుంచి మేడారం వరకు సెల్ ఫోన్, ఇంటర్నెట్ కనెక్టివిటీకి ఎలాంటి ఇబ్బందులు, అవరోధాలు తలెత్తకుండా మరో తొమ్మిది చోట్లా తాత్కాలిక టవర్లను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. వరంగల్ నుంచి మేడారం వరకు సిగ్నల్స్ అంతరాయం కలగకుండా గట్టమ్మ ఆలయం నుంచి మేడారం వరకు వీటిని అమర్చే ప్రయత్నాల్లో ఉంది.ఇందులో ములుగు సమీపంలోని గట్టమ్మ ఆలయం, ఊరట్టం క్రాస్ రోడ్డు, కొత్తూరు, రెడ్డిగూడెం, జంపన్నవాగు, కాజ్ వే, మేడారం సమ్మక్క గద్దెలు, ఆర్టీసీ బస్టాండ్, గెస్ట్ హౌజ్ వద్ద ఈ తాత్కాలిక టవర్లను ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు దానిని సంబంధించిన పనులు పూర్తయినట్లుగా బీఎస్ఎన్ఎల్ అధికారులు చెబుతున్నారు. ఈ టవర్ల ద్వారా 2జీ, 3జీ సేవలు నిరంతరాయంగా అందించనున్నట్లు పేర్కొంటున్నారు. భక్తులకు ఇంటర్నెట్ సేవలను అరచేతిలోకి తెచ్చేందుకు బీఎస్ఎన్ఎల్ మేడారం మహాజాతరలో 16 చోట్లా హాట్ స్పాట్ సేవలను అందుబాటులోకి తెచ్చే పనులు చేపడుతున్నారు.ఈ మేరకు ములుగు ఎంట్రన్స్ లోని గట్టమ్మ గుడి, కొత్తూరు రోడ్, కొత్తూరు స్కూల్, ఊరట్టం క్రాస్ రోడ్డు, కాజ్‌వే, రెడ్డిగూడెం స్కూల్, హరిత హోటల్, నార్లాపూర్, ఇంగ్లిష్ మీడియం స్కూల్, ఐటీడీఏ గెస్ట్ హౌస్, బస్టాండ్, వాచ్ టవర్, ఆసుపత్రుల వద్ద ఒక్కొక్కటి, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, మేడారం అమ్మవారి గద్దెల ప్రాంతాల్లో హాట్ స్పాట్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు.ఆయా సెంటర్ల వద్ద పనులు కూడా పూర్తి చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ హాట్ స్పాట్ సెంటర్లకు వంద అడుగుల లోపు ఏ నెట్ వర్క్ వినియోగదారులైనా సులభంగా లాగిన్ అయి వైఫై సేవలు వినియోగించుకోవచ్చు. 10 నుంచి 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో వన్ జీబీ వరకు డేటా వాడుకోవచ్చు.గత జాతర సమయంలో ప్రభుత్వం ఈ ఉచిత వైఫై సేవల కోసం సుమారు రూ.20 లక్షల వరకు కేటాయించగా.. ఈసారి కూడా అంతే నిధులతో సేవలందించేందుకు ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.మహాజాతర మేడారంలో ఈ నెల 15వ తేదీ నుంచి బీఎస్ఎన్ఎల్ వైఫై సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు జాతర జరగనుండగా.. జాతర పూర్తిగా ముగిసే 25వ తేదీ వరకు వైఫై సేవలు అందుబాటులో ఉండనున్నాయి. బీఎస్ఎన్ఎల్ కు సంబంధించిన అన్ని రకాల సేవలను పర్యవేక్షించేందుకు మూడు టీములను కూడా ఏర్పాటు చేశారు. ఆయా బృందాల్లో 20 మంది అధికారులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ కనెక్టివిటీ, సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించనున్నారు. మేడారం జాతరలో ఫ్రీగా బీఎస్ఎన్ఎల్ సిమ్ములు కూడా అందజేయనున్నారు. వాటిని రూ.249 ప్లాన్ తో రీఛార్జ్ చేసుకుంటే 45 రోజుల పాటు ప్రతి రోజు 2 జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్లు, అన్ లిమిటెడ్ ఔట్ గోయింగ్, ఇన్ కమింగ్ కాల్స్ సేవలు పొందవచ్చని అధికారులు చెబుతున్నారు.

# రాయ్ చూర్‌లో రామ్ లల్లా

**బెంగళూరు :** రాయ్‌చూర్‌లో కృష్ణా నదీ తీరాన బయటపడిన విష్ణుమూర్తి విగ్రహం అచ్చం అయోధ్య బాల రాముడి విగ్రహాన్ని పోలి ఉంది. అచ్చం అయోధ్య బాల రాముడి విగ్రహాన్ని పోలిన విగ్రహాన్ని కర్ణాటకలోని రాయ్‌చూర్‌లో కనుగొన్నారు. మొత్తం దశావతారాలతో కూడిన విష్ణుమూర్తి విగ్రహం దాదాపు అయోధ్య రాముడినే పోలి ఉండడం ఆసక్తికరంగా మారింది. దీంతో పాటు ఓ శివలింగమూ బయటపడింది. రాయ్‌చూర్‌లో పురావస్తు శాఖ జరిపిన తవ్వకాల్లో ఇవి వెలుగులోకి వచ్చాయి. ఈ రెండూ 11 లేదా 12వ శతాబ్దానికి చెందినవిగా భావిస్తున్నారు పురావస్తు శాఖ అధికారులు. విష్ణుమూర్తి విగ్రహాన్ని కృష్ణా నదీ తీరంలో కనుగొన్నారు. అక్కడే శివలింగమూ బయట పడింది. స్థానికుల్లోనూ ఈ ఘటన ఆసక్తి కలిగించింది. "బహుశా ఈ శివలింగం, విష్ణుమూర్తి విగ్రహం 11 లేదా 12వ శతాబ్దానికి చెందినవై ఉండాలి. ఈ రెండు విగ్రహాలూ ఆయా ఆలయాల్లోని గర్భగుడుల్లో ఉండి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నాం. ఇక్కడి ఆలయం నీటిలో మునిగిపోయి ఉండొచ్చు"

**– పురావస్తుశాఖ అధికారులు**





శంఖుచక్రాలతో ఉన్న విష్ణుమూర్తి విగ్రహంపై దశావతారాలు చెక్కి ఉన్నాయి. వేదాల్లో వేంకటేశ్వరస్వామిని వర్ణించినట్టుగానే ఈ విష్ణుమూర్తి విగ్రహం ఉందని అధికారులు వెల్లడించారు. అయితే...ఇక్కడ గరుడ విగ్రహం మాత్రం కనిపించలేదని తెలిపారు. అయోధ్య రాముడి విగ్రహాన్ని చెక్కిన అరుణ్ యోగిరాజ్ ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. ప్రతిష్ఠించిన సమయంలో చూస్తే అసలు ఆ విగ్రహాన్ని చెక్కింది తానేనా అని ఆశ్చర్యపోయానని చెప్పాడు. అలంకరణ తరవాత అంత ఆ రామయ్య విగ్రహానికి అంత అందం వస్తుందని ఊహించలేదని అన్నాడు. ప్రాణ ప్రతిష్ఠ జరిగిన తరవాత ఏదో తెలియని అందం అందులోకి వచ్చి చేరిందని ఆనందం వ్యక్తం చేశాడు. ఓ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశాడు. "ప్రాణ ప్రతిష్ఠ జరిగిన తరవాత బాల రాముడి విగ్రహం రూపు రేఖలే మారిపోయాయి. అసలు తయారు చేసింది నేనేనా అని నాకే అనుమానం వచ్చింది. అలంకరణ తరవాత రామయ్య స్వరూపమే మారిపోయింది. చెక్కుతున్న సమయంలోనే ఒక్కో దశలో ఒక్కో విధంగా కనిపించింది. కానీ ఆభరణాలతో అలంకరించిన తరవాతే మొత్తం రూపురేఖలు మారిపోయాయని రామ్లల్లా విగ్రహ శిల్పి అరుణ్ యోగిరాజ్ అన్నారు.

# ఖబర్దార్ పోచారం భాస్కర్ రెడ్డి

## - నోరు అదుపులో పెట్టుకోవాలంటూ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం

**వాస్తవ నేస్తం,కోటగిరి:** ఖబర్దార్ పోచారం భాస్కర్ రెడ్డి నోరును అదుపులో పెట్టుకొని మాట్లాడాలంటూ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటగిరి మండల కేంద్రంలో గురువారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశం కాంగ్రెస్ నాయకులు, ఎంపీటీసీ కొట్టం మనోహర్ మాట్లాడుతూ... బాన్సువాడ పట్టణ కేంద్రంలోని బుధవారం ఒక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ స్పీకర్ స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తనయుడు, డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి పై వాడు వీడు అనే అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. అవినీతి అక్రమాలకు నిలయంగా ఉన్న మీరు కాంగ్రెస్ నాయకుల గురించి విడ్డూరంగా ఉందని అయన అన్నారు. ఉన్నతమైన హొదాలలో ఉన్న మీరు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్



పార్టీ జిల్లా నాయకులు గంగాధర్ దేశాయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షాహిద్, గర్దాస్ ఆనంద్, హనుమంతు, అఫ్జల్,హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఆదీ మహోత్సవంలో కాత్లే శ్రీధర్ బృందం



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించనున్న ఆదీ మహోత్సవ కార్యక్రమానికి ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్, ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్, డెంస్సా గుస్సాడి బృందం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మా బృందానికి తెలంగాణ రాష్ట్రం తరపున పిలుపునివ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, తిరుపతి, ప్రవీణ్, భీమ్రావు, మారుతి, నితిన్, మోతిరం, దినేష్, సంజీవ్, లక్ష్మణ్, దత్తు, చరణ్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు

## ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా లకావత్ రమేష్



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** కొమురం భీమాసిఫాబాద్ జిల్లా జైనూరు మండల కేంద్రంలో బుధవారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షునిగా లకావత్ రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఆత్రం రాము, శ్రీనివాస్, సంతోష్, రెడ్యానాయక్, జనరల్ సెక్రటరీలుగా మడావి మాణిక్ రావు, రామేశ్వేర్, గౌరవ అధ్యక్షులుగా గంగారం, ఆత్రం తుకారం, ప్రచార కార్యదర్శులుగా దత్తు, మనోజ్, నాందేవ్, మడావి సీతారాం, ట్రెజరీగా వసంత్, జాయింట్ సెక్రటరీలుగా మేస్త్రం రాము, రాథోడ్ గణేష్, మడవి సురేష్, మేస్త్రం రవి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లుగా రవికిరణ్ జాదవ్, రవీందర్ లు ఎన్నికయ్యారు.

## మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య వైద్య శిబిరం




**వాస్తవ నేస్తం,మేడ్చల్:** జిల్లాలోని మూడుచింతలాపల్లి మండలం, అద్రాస్ పల్లి గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 125 మందికి షుగర్, బీపీ, టెస్టులు నిర్వహించారు. ఈకార్యక్రమములో మాజీ సర్పంచ్ బోయిని లలిత నర్సి%శీ%హులు, డాక్టర్లు ఓమర్ ,అపూర్వ , శ్రీయ, కుషలు ,మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, అఖిల, పంచాయతీ సెక్రటరీ ఉష, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బాణాల



**వాస్తవ నేస్తం,వైరా:** హైదరాబాద్ లో ఖమ్మం ఎంపీ లోక్ సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు మామ తొట్టెంపుడి సుబ్బారావు దశదినకర్మ హాజరై పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన ఖమ్మం ఎంపీ లోకసభ పక్ష నేత నామానాగేశ్వర రావు క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ కనక మెడల సత్యనారాయణ రైతు బంధు జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు టెలికం అడ్వైజరీ మెంబర్ చిత్తారి సింహాద్రి యాదవ్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోరంపూడి ప్రసాద్ నామ సేవా సమితి సభ్యులు చీకటి రాంబాబు కే పి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ కంటి ఆస్పత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు



**వాస్తవ నేస్తం,వైరా:** లయన్స్ వైరా కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించిన చోట ఆపరేషన్లు అవసరమని గుర్తుంచిన విమ్ బంజర మరియు నేరడ గ్రామాలకు చెందిన 10 మంది వృద్దులకు ఉచితం గా కంటి ఆపరేషన్లు చేసాము అని లయన్స్ కంటి హాస్పటల్ చైర్మన్ గాట్ అంబాసిడర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకరరావు ఉంద్రు వరలక్ష్మి కొరకొప్పుల దివ్యా లగడపాటి లక్ష్మీరాజ్యం తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ రామకృష్ణ గోపి జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు.

## కొప్పురావూరి స్టీల్ ప్రారంభించిన మల్లునందిని




**వాస్తవ నేస్తం,వైరా:** కొప్పురావూరి స్టీల్ షాపును ప్రారంభించిన డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క వైరా నియోజకవర్గ కేంద్రంలో కొప్పురావూరి స్టీల్ షాపును ముఖ్య అతిథిగా విచ్చేసితెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖల మంత్రివర్యులైన మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఖమ్మం పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మల్లు నందినివిక్రమార్క పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం షాపు యజమాని కొప్పురావూరి శబరినాథ్ కు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు అనంతరం శబరినాథ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు వివిధ హొదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క మేడారం జాతర



పచ్చని అడవిలో కొలువైన సమ్మక్క సారక్క
కుంకుమ బరిణే లో గద్దెకు పయనం
కోయ పూజారులతో కొలువైన చిలకలగుట్ట
తల్లికి తడి బట్టలతో తానాలతో పూనకాలు!!!

ధరణిలో సమ్మక్క సారక్కలు
కంక వనంలో సమ్మక్క సారక్క
మమ్ముకాపాడే సమ్మక్క సారక్క
కోయ ప్రాంతమందు సమ్మక్క సారక్క!!!

వీరులు శూరులు సమ్మక్క సారక్క
త్యాగాల సిరులు సమ్మక్క సారక్క
కుంకుమ భరణిలో సమ్మక్క సారక్క పూజలు
సమ్మక్క సారక్క దీవెనలతో కొంగుబంగారం!!!

నిలువెత్తు బంగారు బెల్లంతో
మొక్కులుజి
అంబరమంటే సంబురం మన మేడారం
కోరిన కోరికలు తీర్చే సమ్మక్క సారక్కలు
భారతదేశం లో జరిగే అతి పెద్ద జాతరమేడారం!!!

మూడు రోజులపాటు ముచ్చటగా జరిగే మేడారం జాతర
బంగారం పెట్టి బాగుండాలని కోరే భక్తులు
నలుమూలల నుండి తరలివచ్చే భక్తులు
మహిమలున్న దేవతా మూర్తి సమ్మక్క!!!
భక్తులు తల్లికి నిలువెత్తు బంగారు పెట్టి కొలిచెదరు
ములుగు జిల్లాలో మూడు రోజుల పండుగ మేడారం!!!



దేవులపల్లి రమేశ్,
కలం : శ్రీ వర్ష
నంగునూర్, సిద్దిపేట జిల్లా
చరవాణి :- 9963701294

## ఇంటర్ ప్రాక్టికల్ సెంటర్‌ను సందర్శించిన డీఐఈవో రవి బాబు



**వాస్తవ నేస్తం,వైరా:** సైన్స్ ప్రాక్టికల్ పరీక్షల తనిఖీలలో భాగంగా స్థానిక వైరాలోని క్రాంతి జూనియర్ కళాశాలను ఉమ్మడి ఖమ్మం జిల్లా డీఐఈవో రవి బాబు సందర్శించారు. ఈ సందర్భంగా రవిబాబు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు విభిన్నమైన చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,స్పష్టమైన ప్రణాళిక ద్వారా ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ సబ్జెక్టుకు రూపొందించిన ప్రాక్టికల్స్ రికార్డు అదేవిధంగా ఫిబ్రవరి 19న ఎన్విరాన్మెంటల్ పరీక్షకు సంబంధించి 60 మార్కులకు థియరీ రికార్డుకు 40 మార్కులు కేటాయించారని ఈ విషయాల మీద స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. అదేవిధంగా అధ్యాపకులకు పరీక్షల నిర్వహణ మీద పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్,డిపార్టుమెంటల్ ఆఫీసర్ జోజి రెడ్డి,హెచ్ వెంకటేశ్వరరావు,అధ్యాపకులు లింగారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**వాస్తవ నేస్తం,కూకట్‌పల్లి:** 124-డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ నుండి పీజేఆర్ నగర్ కు వెళ్లే సీసీ రోడ్డు కొరకు గతంలో యాభై లక్షల రూపాయల నిధులు మంజూరై, ఇప్పుడు పెండింగ్ నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సిసి రోడ్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, సి.ఎచ్ భాస్కర్, పోశెట్టిగౌడ్, మహేష్, మహబూబ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సర్వేను పరిశీలించిన ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి



**వాస్తవ నేస్తం,వైరా:** మండలం తాటిపూడి ,గొల్లపూడి, వల్లాపురం గ్రామాలలో మండల అభివృద్ధి అధికారి దగ్గుల కరుణాకర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలలో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తులు గ్యాస్ పంపిణీ సర్వే ని కరుణాకర్ రెడ్డి పరిశీలించి వారి నుంచి సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించడంతోపాటు పంచాయతీల సెక్రటరీలకు పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం లేకుండా చూడాలని ఏ గ్రామంలో పారిశుద్ధ సమస్యలు రాకూడదని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరిలు వేణు, ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వాయిదా ‘ఈగల్’కు లాభమా..?

సంక్రాంతి పండక్కి రావాల్సిన సినిమా.. ఈగల్. కానీ అప్పుడు పోటీ మరీ ఎక్కువైపోవడం, థియేటర్ల సర్దుబాటు సమస్యగా మారడంతో పెద్ద మనసు చేసుకుని పోటీ నుంచి తమ చిత్రాన్ని తప్పించారు ఈగల్ మేకర్స్.అందుకు ప్రతిఫలంగా కొంచెం స్థాయి ఉన్న సినిమాలేవీ రిలీజ్ కాకుండా చూసింది నిర్మాతల మండలి. పెద్దగా పోటీ లేకుండా రిలీజ్ కావడం ‘ఈగల్’కు మంచిదే కానీ.. ఇది అన్ సీజన్ కావడం ప్రతికూలాంశంగా కనిపిస్తోంది. సంక్రాంతి టైంలో ఎక్కువ సినిమాలు రిలీజైనా జనం ఎగబడతారు. అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా జరుగుతాయి. టాక్ కొంచెం బాగుంటే ఈజీగా పాసైపోతుంది సినిమా. ‘నా సామి రంగ’ లాంటి యావరేజ్ మూవీ పండక్కి ఎలా ఆడేసిందో తెలిసిందే. సంక్రాంతికి ఎగబడి సినిమాలు చూశాక జనం.. తర్వాత కొన్ని వారాల వరకు కొత్త సినిమాల వైపు చూడటం కష్టమే.అందుకే తర్షతి రెండు వారాల్లో తెలుగు నుంచి సినిమాలే రిలీజ్ కాలేదు. గత వారం వచ్చిన అనేక చిన్న సినిమాలను జనం పట్టించుకోలేదు. ‘అంబాజీపేట మ్యారేజి బ్యాండు’ పర్వాలేదనిపించింది. ఇక ఈ వారం బాక్సాఫీస్ విషయానికి వస్తే.. అడ్వాన్స్ బుకింగ్స్ పరంగా డల్లుగానే కనిపిస్తోంది. ‘ఈగల్’ సినిమాకు కూడా దాని స్థాయిలో బుకింగ్స్ జరగట్లేదు. ఫాస్ట్ ఫిల్లింగ్ షోలు తక్కువగా కనిపిస్తున్నాయి. 90 శాతం షోలు గ్రీన్ కలర్లోనే కనిపిస్తున్నాయి. ఇక ఈ వారం పోటీలో ఉన్న మిగతా చిత్రాల మీద కనీస ఆసక్తి కూడా కనిపించడం లేదు. యాత్ర-2, లాల్ సలాం, ట్రూ లవర్ సినిమాలకు మరీ నామమాత్రంగా కనిపిస్తున్నాయి బుకింగ్స్. రవితేజ సినిమా అంటే మామూలుగా బుకింగ్స్ ఈపాటికి ఫాస్ట్ ఫిల్లింగ్ మోడ్‌లో ఉండాలి.



# ప్రేమికుల జీవితాలకు ప్రతిబింబం

మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్లో నటిస్తున్న సినిమా ‘ట్రూ లవర్’. మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పీ ఎంటర్టైన్ మెంట్ బ్యానర్స్ పై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ప్రభురామ్ వ్యాస్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను డైరెక్టర్ మారుతి, నిర్మాత ఎస్ కేఎన్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నెల 10న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ మాట్లాడుతూ, ‘తమిళంలో ఈ సినిమాని ‘లవర్’ పేరుతో తెరకెక్కించారు. దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ ఈ స్క్రిప్ట్ చెప్పినప్పుడు ఎంతో ఎగ్జైటింగ్గా అనిపించింది. మన జీవితంలో ఏదీ రైట్ కాదు, ఏదీ రాంగ్ కాదు. సందర్భాన్ని బట్టి, మనం ఆ విషయాన్ని చూసే కోణాన్ని బట్టి ఒక్కొక్కరు ఒక్కోలా తీసుకుంటారు. అలా ఒక అమ్మాయి అబ్బాయిని చూసే పర్సెప్షన్, అబ్బాయి అమ్మాయిని చూసే పర్సెప్షన్ కొన్ని వేర్వేరు సందర్భాల్లో ఎలా ఉంది అనేది ఈ సినిమాలో ఎంతో సహజంగా తెరకెక్కించారు దర్శకుడు. ఒక జంట మధ్య ఆరేళ్ల కాలంలో జరిగే కథ ఇది. ప్రతి ప్రేమికుడు, ప్రేమికురాలు తమ జీవితాలతో ఈ సినిమాలోని సన్నివేశాలను, సందర్భాలను రిలేట్ చేసుకుంటారు. అదే ఈ సినిమాలోని యూనిక్ నెస్. ఇందులో దివ్య అనే క్యారెక్టర్లో నటించాను’ అని అన్నారు.

# జాన్వీకపూర్ దశ తిరుగుతోంది



బాలీవుడ్ ఎంట్రీ ఎప్పుడో ఇచ్చినప్పటికీ సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తున్న శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ ఎప్పుడైతే దేవర ఒప్పుకుందో అప్పటి నుంచి దశ తిరుగుతున్నట్టే ఉంది. జూనియర్ ఎన్టీఆర్ సరసన ఎవరైతే బాగుంటారోనని వెతికి మరీ ఈమెను లాక్ చేసుకున్న దర్శకుడు కొరటాల శివ ఇప్పటిదాకా చేసిన షూటింగ్ లో ఆమె పెర్ఫార్మన్స్ పట్ల చాలా సంతృప్తికరంగా ఉన్నాడట. రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్ లో తెరకెక్కబోయే ఆర్సి 16లోనూ తననే తీసుకునే అవకాశాలున్నట్టు ఆల్రెడీ టాక్ మొదలైంది. తారక్ ఫీడ్ బ్యాక్ విన్నాకే చరణ్ టీమ్ సీరియస్ గా ఆలోచిస్తోందని వినికిడి. ఇదే కాదు హిందీలో మూడు భాగాలుగా అత్యంత భారీ బడ్జెట్ తో నితీష్ తివారి తీయబోయే రామాయణంలోనూ తనకు కీలక పాత్ర ఆఫర్ చేసినట్టు ముంబై టాక్. నిజానికి సీత క్యారెక్టరే ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది కానీ ముందు అనుకున్న సాయిపల్లవి ఎస్ చెప్పిందో నో చెప్పిందో ఇంకా బయటికి రాలేదు. ఒకవేళ ఒప్పుకుని ఉంటే జాన్వీ కపూర్ కి ఎలాంటి పాత్ర ఇచ్చారనేది సస్పెన్స్ గా ఉండబోతోంది. నితీష్ డైరెక్షన్ లో జాన్వీ గతంలో బవాల్ చేసింది. తాజాగా ఆయన ఆఫీస్ దగ్గర కనిపించడంతో లుక్ టెస్ట్ కోసమేననే ఊహాగానాలు మొదలైపోయాయి. కన్ఫర్మ్ అయితే కాలేదు. చూస్తుంటే జాన్వీ కపూర్ గుడ్ టైం మొదలైనట్టే ఉంది. దేవర రెండు భాగాలు కాబట్టి అది కనక బ్లాక్ బస్టర్ అయితే ఒక్కసారిగా జాతకం మారిపోయింది. ఇంకోవైపు రామ్ చరణ్ ప్రాజెక్టు ఓకే అయితే జాక్ పాట్ కొట్టినట్టే. ఇంత బ్యాక్ గ్రౌండ్ ఉన్నా హిందీలో స్టార్ హీరోల సరసన ఆఫర్లు రాక ఎక్కువ ఫిమేల్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తున్న జాన్వీ కపూర్ కి సరైన బ్రేక్ తెలుగులోనే దక్కేలా ఉంది.




# ‘వ్యూహం’ సినిమాకు గ్రీన్ సిగ్నల్..

దర్శకుడు రాంగోపాల్ వర్మ నిర్మించిన ‘ వ్యూహం’ సినిమాకు సెన్సార్ అడ్డంకులు తొలిగాయి. హైకోర్టు సూచనలతో సినిమాకు రెండోసారి సెన్సార్ సర్టిఫికేటును విడుదల చేయడంతో ఈనెల 16న సినిమాను విడుదల చేసేందుకు సినిమా నిర్మాత సిద్ధం చేసుకున్నారు. కాగా రెండు నెలలక్రితమే సినిమాను పూర్తి చేసుకున్న చిత్ర బృందం సెన్సార్ సర్టిఫికేట్‌ను సాధించి విడుదలకు సిద్ధం చేసింది. సినిమాలో ప్రముఖ రాజకీయ పార్టీకి చెందిన నాయకులను కించపరిచేవిధంగా ఉందని ఆరోపిస్తూ టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్‌తో పాటు మరికొందరు సినిమాను విడుదల చేయవద్దంటూ కోర్టులో పిటిషన్ ధాఖలు చేశారు. దీంతో సినిమా విడుదలకు బ్రేక్ పడింది. చిత్రనిర్మాత, దర్శకుడు తదితరులు కోర్టును ఆశ్రయించడంతో దానికి ప్రతిగా పిటిషన్‌లు దాఖలు కావడంతో మరోసారి హైకోర్టు సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. మరోసారి చిత్రాన్ని పరిశీలించి సినిమాకు సర్టిఫికేట్‌ను జారీ చేయవలసిందిగా ఆదేశించడంతో సెన్సార్ బోర్డు సినిమాకు యూ సర్టిఫికేట్‌ను జారీ చేసింది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com